



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, అక్టోబరు 29, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# రైతులకు రుణమాఫీ

## కాంగ్రెస్ గెలిచాక దేశవ్యాప్తంగా అమలు చేస్తాం

జీఎస్టీని పునఃపరిశీలిస్తాం.. స్లాబులు రద్దు.. దేశమంతా ఒకే పన్ను

బీజేపీ, టీఆర్ఎస్.. రెండూ ఒక్కటే.. 'రాజు' పాలనలో తెలంగాణ

భూములన్నీ లాక్కుంటున్నారు.. ధరణిలో తప్పులను సవరిస్తాం

జోడో యాత్రలో రాహుల్ గాంధీ.. వైద్యం, విద్యకు బడ్జెట్‌లో 15శాతం

చేనేతపై 5% జీఎస్టీని తొలగిస్తాం..దివ్యాంగుల సమస్యలు పరిష్కరిస్తాం

## పాదయాత్రలో రాహుల్ హామీలు



"కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మరోసారి రైతులకు రుణ మాఫీ అమలు చేస్తాం. నోట్ల రద్దు, జీఎస్టీతో చిరు వ్యాపారులు చితికిపోయారు. లఘు, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. వేలాది మందికి ఉపాధి లేకుండా పోయింది. మేము గెలిచాక జీఎస్టీపై పునః పరిశీలన చేపట్టి, సమూల మార్పులు తీసుకొస్తాం. ఐదు పన్నుల (స్లాబుల) విధానాన్ని రద్దు చేసి.. ఒకటే పన్ను(స్లాబు)ను తెస్తాం" అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. నారాయణపేట జిల్లాలోని మరికల్ నుంచి మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ దేవస్థానం వరకు శుక్రవారం(51వ రోజు) భారత్ జోడో యాత్ర కొనసాగింది. సాయంత్రం మన్యంకొండ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో రాహుల్ గాంధీ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పోడు భూములపై గిరిజనులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తామని స్పష్టం

- మిగతా 2వ పేజీలో



# రైతన్నలకు అండగా సర్కారు

## అన్నదాతల కుటుంబాలకు రైతు బీమాతో భరోసా..

### ఏ కారణంతో చనిపోయిన రూ.5 లక్షల చెక్కు అందజేత

వ్యవసాయం చేస్తున్న రైతు కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రైతు బీమాతో అన్నదాతలకు భరోసాను కల్పిస్తుంది. వ్యవసాయం చేసే రైతు ఏ కారణంతో మరణించినా అతడి కుటుంబం రోడ్డున పడకూడదు, ఆర్థిక ఇబ్బందులతో సతమతం కాకూడదు, పిల్లలు చదువులు ఆగిపోకూడదు అనే గొప్ప సంకల్పంతంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు బీమా' పథకం అన్నదాతల కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నది. ప్రతి ఏడా ది ఆగస్టు నెలలో రైతులకు సంబంధించి బీమా ప్రీమి యం డబ్బులను ప్రభుత్వమే చెల్లించడం జరుగుతుంది. ఏ కారణంతోనైనా రైతు మృతి చెందిన వారం, పది రోజు ల వ్యవధిలోనే నామిని ఖాతాల్లో రూ.5లక్షలు రైతు బీమా పరిహారం జమచేస్తున్నారు. ఎలాంటి పైరవీ, అవినీతికి అస్కారం లేకుండా నేరుగా రైతు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం 2018వ సంవత్సరంలో రైతు బీమా పథకం ప్రారంభించిన్పటి నుంచి నియోజకవర్గంలో 659 మంది రైతులకు పరిహారం అందించింది. దీంతో ఎంతో మంది అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తూ.. కష్టకాలంలో తమ కుటుంబాలకు అండగా నిలుస్తూ, తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని చెబుతున్నారు. ఇప్పటికి వర కూ మహేశ్వరం నియోజరవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతు కుటుంబాలకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కందుకూరు మండలంలో 216 మంది రైతులకు రూ.10.80 లక్షలు, మహేశ్వరం మండలంలో 170 మంది రైతులకు రూ.8.50 లక్షలు, బాలాపూరు మండలంలో 18మంది రైతులకు రూ.90లక్షలు, ఆమనగల్లు, మండలంలో 117మంది రైతులకు రూ.5.85 లక్షలు, కడ్తాల్ మండలంతలో 138 మంది రైతులకు రూ.6.90 లక్షలు.. మొత్తంగా 659మంది రైతులకుగాను రూ. 32.95లక్షల రూపాయలను

- మిగతా 2వ పేజీలో

# 'సినిమా' ఇంకా ఉంది!

## మొయినాబాద్ ఫామ్‌హౌస్ వ్యవహారంలో నాలుగు ఆడియోల్లో రెండు బయటకు..

సందర్భాన్ని బట్టి మిగతావాటిని కూడా!

త్వరలోనే ఒక వీడియో కూడా విడుదల

తమ పార్టీ ఎమ్మెల్యేలపై ప్రలోభాల వల.. మొయినాబాద్ ఫాంహౌస్ ఘటనకు సంబంధించిన వ్యవహారంపై ఇప్పటికే రెండు ఆడియోలను లీక్ చేసిన టీఆర్ఎస్.. సందర్భాన్ని బట్టి మిగతా రెండింటినీ విడుదల చేసే వ్యూహంతో ఉంది. టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈ వ్యవహారాన్ని ఢిల్లీలో బయటపెట్టాలని తొలుత భావించినా, ప్రస్తుతానికి ఆ ప్రతిపాదనను వాయిదా వేసుకున్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఆదివారం ఆ నియోజకవర్గంలో నిర్వహించనున్న బహిరంగ సభలోనే కేసీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించాలని భావిస్తున్నారు. అప్పటిదాకా ఆ అంశం చల్లారిపోకుండా వేడిగా ఉండేలా చూసేందుకే శుక్రవారం నాడు రెండు ఆడియోలను విడుదల చేసినట్టు టీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. కేసీఆర్ ఈ ఆడియో, వీడియోల వ్యవహారాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం వద్ద మొత్తం నాలుగు ఆడియోలు, ఒక వీడియో ఉండగా.. వాటిలో రెండింటిని విడుదల చేశారని, మిగతా రెండింటినీ అవసరాన్ని బట్టి ఏదో ఒక సమయంలో సోషల్‌మీడియాకు విడుదల చేసే అవకాశాలున్నాయని సమాచారం. ఈ నేపథ్యంలోనే.. "సినిమా ఇంకా ఉంది" అని టీఆర్ఎస్ కీలక నేత ఒకరు పేర్కొన్నారు. ఫామ్‌హౌసలో తీసిన వీడియోల్లో కూడా కీలక అంశాలున్నాయని, వాటన్నింటినీ న్యాయస్థానానికి మాత్రమే సమర్పిస్తే బాగుంటుందేమో

- మిగతా 2వ పేజీలో






మునుగోడు ఉప ఎన్నికలో కూసుకుంట్లను

## భారీ మెజార్టీతో ఆశీర్వదించండి

బీఆర్ఎస్ అభ్యర్థితో ఎన్నికల ప్రచారం, రోడ్ షోలో ఎమ్మెల్యేలు




## మునుగోడు ఆడబిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి




ప్రజాస్వామ్యంలో

# తప్పటడుగులు

దేశంలో జరిగేవి ఎన్నికలు కావు.. వేలం పాటలు!

తెలంగాణలో ఉప ఎన్నికకు రూ.400 కోట్లు ఖర్చా?

బ్రిటన్‌లో 650 ఎంపీ ఎన్నికలకు రూ.260 కోట్లు

యువత చేతిలోనే మార్పు.. రిషి సునాక్ స్ఫూర్తి

లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్


దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

9199 4922 2450

# రైతన్నలకు అండగా సర్కారు

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించింది. అలాగే వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్, ఎకరానికి రూ.10 వేలు పెట్టుబడి సాయం, గిట్టుబాటు ధరను కల్పించి అన్నదాతలకు అండగా నిలుస్తుండడంతో రైతులు ఆనందాన్నివ్యక్తం చేస్తూ.. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దీవెనతలతో ముంచేత్తుతున్నారు. ఏ కారణంతోనైనా అన్నదాత మరణిస్తే.. రైతు బీమా పథకంతో వారం పది రోజుల్లో నామిని బ్యాంక్ ఖాతాలో జమ చేస్తున్నామని మహేశ్వరం డివిజన్ వ్యవసాయ శాఖ ఏడీఏ సుజాత తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ప్రజాస్వామ్యంలో తప్పటడుగులు

**దేశంలో జరిగేవి ఎన్నికలు కావు.. వేలం పాటలు!**

**తెలంగాణలో ఉప ఎన్నికకు రూ.400 కోట్లు ఖర్చా?**

**బ్రిటన్‌లో 650 ఎంపీ ఎన్నికలకు రూ.260 కోట్లు**

**యువత చేతిలోనే మార్పు.. రిషి సునాక్ స్ఫూర్తి**

**లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్**



దేశంలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకునేందుకు జరుగుతున్నవి ఎన్నికలు కావని, వేలం పాటలని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. డబ్బున్న వాళ్లు, వారసత్వంతో వస్తున్న వాళ్లకే రాజకీయంగా అవకాశాలు వస్తున్నాయని, సామర్థ్యం ఉన్నవాళ్లకు నాయకత్వాన్ని అందించడం లేదని చెప్పారు. మనం ప్రజాస్వామ్యంలో ఎక్కడో తప్పటడుగులు వేస్తున్నామని, పార్టీల్లో అంతర్గత ప్రజాస్వామ్యం లేకుండా సమర్థులు నాయకులు కాలేరని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడారు. కొన్నిసార్లు రాజకీయ పార్టీలు మంచివాళ్లు, నిజాయతీపరులకు టికెట్లు ఇస్తున్నా వాళ్లు గెలిచే పరిస్థితి ఉండడం లేదని, వారసులు, ఎంత ఖర్చు పెట్టగలరు, ఏ కులం.. అని చూసి నాయకులను ఎన్నుకుంటున్నారని చెప్పారు.



# భారత్ జోడో యాత్ర కు అపూర్వ స్పందన

**అడుగడుగునా రాహుల్ గాంధీకి నీరాజనాలు పడుతున్న ప్రజలు**

**విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా రాహుల్ పాదయాత్ర**

**బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**

వార్త మిర్రర్ ప్రతినిధి, రంగారెడ్డి : నారాయణ్ పేట్ జిల్లా మక్తల్ లో పునఃప్రారంభం అయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో దాదాపు 20 కిలోమీటర్లు ఆయనతో పాటు బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి అడుగులో అడుగు వేయటం జరిగింది. బీజేపీ మోడీ సారథ్యంలో కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ ప్రభుత్వం చేస్తున్న విభజన విచ్చిన్న రాజకీయాలకు వ్యతిరేకంగా భారత్ జోడో యాత్ర చేస్తున్నారని నవారు మల్లారెడ్డి అన్నారు. దేశంలో అన్ని కులాలు, మతాల వారు కలిసి మెలసి ఉండాలనే ఉద్దేశం తో చేపట్టిన రాహుల్ గాంధీ పాదయాత్రలో రేవంత్ రెడ్డి , బట్టి , ఉత్తం కుమార్ రెడ్డి, మధు యాష్కీ తదితరులు పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు భారత్ జోడో పాదయాత్రను పెద్ద ఎత్తుఎత్తున పాల్గొన్నారన్నారు . ఇప్పుడు దేశంలో బీజేపీ ప్రభుత్వం గాని ఇటు మన తెలంగాణ రాష్ట్రంలో టీ ఆర్ ఎస్ ప్రభుత్వం గాని అస్తమానం వారి అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలి అందుకోసం ఎదైనా చేస్తాం అన్నట్టు దేశంలో కులాల,మతాలు పేరుతో ప్రజల్ని విడదీసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒకవైపు బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారం లో ఉంది కాబట్టి రాష్ట్రాల్లో కాంగ్రెస్ గాని మరియు బీజేపీ యేతర ప్రభుత్వాలని నిరంకుశంగా కుల్చేస్తు ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తోందన్నారు . ఇటు రాష్ట్రంలో టీ ఆర్ ఎస్ పార్టీ అధికారం నిలబెట్టుకోవటం కోసం అసలు వారు ఇచ్చిన ఎన్నికల హామీలు మరచి కొత్త కొత్త పథకాల పేరుతో ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా అన్ని మతాల కులాల వారు కలసి మెలసి ఉండాలనే ఉద్దేశంతో భారత్ జోడోయాత్ర చేస్తున్నారని నవారు మల్లారెడ్డి తెలిపారు. ఓట్ల కోసం సీట్ల కోసం రాజకీయాల కోసం కాకుండా ఒక మంచి ఉద్దేశంతో ముందుకు సాగుతూ భారత దేశ సమైక్యత సమగ్రత ను ప్రజల అంతా కలిసి కాపాడుకోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న విద్వేష రాజకీయాలు పోవాలని, చదువుకున్న యువత కి ఉద్యోగాలు లేక కోట్లాది మంది నిరుద్యోగులు ఇవాళ దేశ వ్యాప్తంగా తీవ్ర నిస్పృహకు లో ఉన్నారనే విషయం రాహుల్ గాంధీ ఈ పాదయాత్రలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారన్నారు. అదే విధంగా పేదరికం పెరిగిపోవటం, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి, రైతులకి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు,జీ ఎస్ టి పేరుతో కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నుల భారంతో చిరు వ్యాపారులు కుదేలు అయ్యారనే విషయాన్ని మనం గమనిస్తే ఇలాంటి సందర్భంలో దేశంలో అయోమయంలో ఉన్న ప్రజానీకానికి బరోసా ఇవ్వటం కోసం రాహుల్ గాంధీ దృఢ సంకల్పంతో భారత్ జోడో పేరుతో పాదయాత్ర చేస్తున్నారన్నారు. తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా మన రాష్ట్రంలో ప్రవేశించిన రెండో రోజు రాహుల్ మేము అతని తో పాటు నడుస్తున్న క్రమంలో హైవే మీదుగా ఉన్న మక్తల్ ఆ తర్వాత మరికల్, జక్లైర్ గుడి గండ్ల తదితర స్థానిక ప్రజల నుండి అపూర్వ స్పందన కనిపించింది, దారి పొడవున సమీప గ్రామాల ప్రజలు రాహుల్ గాంధీ నీ చూడటానికి తండోప తండాలుగా తరలి వచ్చారు. వారి సమస్యలు రాహుల్ కి చెప్పటం వారి కష్టాలు బాధలు ఓపికతో రాహుల్ వినటం తాము గమనించామన్నారు . గత ఈ ఎనిమిది సంవత్సరాలుగా అటు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇటు రాష్ట్రంలో ఉన్న టీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగిన ప్రజలకి ఇప్పుడు ప్రత్యామ్నాయంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మాకు న్యాయం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ది సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. రాబోవు ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో గాని అటు కేంద్రంలో గాని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలకి మంచి పాలన అందిస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారని నవారు మల్లారెడ్డి తెలిపారు.

# ఒకే దేశం.. ఒకే యూనిఫాం

**పోలీసులందరికీ ఒకటే డ్రస్ కోడ్.. ఇది నా సలహా మాత్రమే**

**రాష్ట్రాలపై రుద్దబోవడం లేదు.. ఒకసారి ఆలోచించండి**

**తుపాకీ మోత.. కలం రాత..**

**నక్సలిజం ఏ రూపంలో ఉన్నా ఓడించాలి**

**కూకటివేళ్లతో పెకలించాలి.. ప్రధాని మోదీ స్పష్టీకరణ**

**హోం మంత్రుల చింతన్ శిబిర్‌లో వర్చువల్ ప్రసంగం**



దేశవ్యాప్తంగా పోలీసులందరికీ ఒకటే యూనిఫాం ఉండాలని ప్రధాని మోదీ ప్రతిపాదించారు. ఇది సలహా మాత్రమేనని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం రుద్దబోవడం లేదని స్పష్టం చేశారు. తుపాకీ చేతపట్టడం.. కలం రాతలు.. ఇలా ఏ రూపంలో ఉన్నా నక్సలిజాన్ని ఓడించాల్సిందేనన్నారు. హరియాణాలోని సూరజ్‌కుండ్‌లో హోం మంత్రుల 'చింతన్ శిబిర్'నుద్దేశించి శుక్రవారం ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. పోలీసు బలగాలకు ఒకే విధమైన గుర్తింపు ఉండాలన్న ఉద్దేశంతోనే.. 'ఒకే దేశం.. ఒకటే యూనిఫాం'ను ప్రతిపాదిస్తున్నానని చెప్పారు. 'ఇది ఐదేళ్లకో, 50 ఏళ్లకో, వందేళ్లకో జరగొచ్చు. కానీ ఒకసారి ఆలోచనైతే చేయండి. ఒకే యూనిఫాం ఉంటే దేశంలో ఎక్కడైనా పోలీసులను ప్రజలు ఇట్టే గుర్తు పట్టేస్తారు. రాష్ట్రాలు వాటిపై తమ తమ చిహ్నాలను, నంబర్లను కొనసాగించుకోవచ్చు. పోలీసు బలగాలను ఆ?ధునికీకరించాలి. బహుళ అంతస్తుల పోలీసు స్టేషన్లను నిర్మించాలి. కిందన స్టేషన్లు, పైఅంతస్తులో వారి నివాసగృహాలు ఉండాలి. దీనివల్ల పోలీసులు దూర ప్రాంతాల నుంచి రావాల్సిన అవసరం ఉండదు.' అని అన్నారు.

### సమన్వయం ఉండాలి..

రాష్ట్ర ప్రభుత్వాలు పాత చట్టాలను సమీక్షించి ప్రస్తుత కాలానికి తగినట్లుగా సవరించాలని మోదీ కోరారు. రక్షణ, శాంతిభద్రతల సవాళ్లను ఎదుర్కోవడానికి రాష్ట్రాలన్నీ సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలన్నారు. శాంతిభద్రతల నిర్వహణకు స్మార్ట్ టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్రాలు భిన్న సాంకేతికతలను ఉపయోగిస్తున్నందున ఒకటికొకటి పొసగడం లేదని అందుచేత ఉమ్మడి సాంకేతిక వేదిక అవసరమని తెలిపారు.

### ఆ శక్తుల పట్ల అప్రమత్తం..

తమ మేధస్సుతో యువతను ఉగ్రవాదం వైపు మళ్లించి భావి తరాల మనసులను కలుషితం చేస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. 'దేశ యువతను తప్పుదోవ పట్టించకుండా అడ్డుకునేందుకు.. తుపాకులు చేపట్టే, కలాలతో రాతలు రాసే అన్ని రకాల నక్సలిజాన్నీ కూకటివేళ్లతో పెకలించివేయాలి.' అని స్పష్టం చేశారు.

### అభివృద్ధి లేకే ఉగ్రవాదం

స్వాతంత్ర్యానంతరం జమ్ముకశ్మీర్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి లేకపోవడం ఉగ్రవాదం పెరిగిపోవడానికి ఒక కారణమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. జమ్ముకశ్మీర్ పర్యటనలో ఉన్న రాజ్‌నాథ్ తూర్పు లద్దాక్‌లోని దర్బుక్-ష్యోక్-దౌలత్ బేగ్ ఓల్డి (డీఎస-డీబీవో) రోడ్డు వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సరిహద్దు ప్రాంతాల్లో హెలిప్యాడ్లు, రహదారులు, పలు వంతెనలు సహా 75 కొత్త ప్రాజెక్టులను ప్రారంభించారు. 14 వేల అడుగుల ఎత్తులోని డీఎస-డీబీవో రహదారిపై 120 మీటర్ల పొడవున్న 'క్లాస్-70 ష్యోక్ సేతు' వంతెనను ఆయన ప్రారంభించారు. తూర్పు లద్దాక్‌లో సాయుధ దళాల తరలింపును సులభతరం చేసేవిధంగా ఈ వంతెన వ్యూహాత్మకంగా కీలకం కానుంది.

ఈ 75 ప్రాజెక్టుల కోసం రూ.2,180 కోట్లు ఖర్చు చేశారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీఆర్‌వో) రికార్డు సమయంలోనే అందుబాటులోకి తీసుకొచ్చిందని రక్షణశాఖ తెలిపింది. సరిహద్దు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చైనా దుందుడుకు చర్యలకు దీటైన బదులివ్వడానికి దోహదపడతాయని రక్షణ మంత్రి ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దేశ పురోగతిని తాము కొత్త శిఖరాలకు తీసుకెళ్తున్నామని, ఈ లక్ష్యాన్ని సాధించడంలో బీఆర్‌వో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

### గుజరాత్‌కు 'ఉక్కు' వరం!

**60 వేల కోట్లతో స్టీల్ ప్రాజెక్టు**

అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని మోదీ గుజరాత్‌పై ఎడాపెడా వరాల వర్షం కురిపిస్తున్నారు. శుక్రవారం రూ.60 వేల కోట్లతో సూరత్‌లోని హజీరా స్టీల్ ప్లాంటు విస్తరణ ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. ఈ 'ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా' ప్రాజెక్టుతో దేశమంతటా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. గత ఎనిమిదేళ్లలో భారత ఉక్కు పరిశ్రమ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఇండస్ట్రీగా అవతరించిందని తెలిపారు. ఇది మౌలిక వసతుల రంగాన్ని శక్తిమంతం చేసి.. 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

# 'సినిమా' ఇంకా ఉంది!

(మొదటి పేజీ తరువాయి)

అన్న ఆలోచన కూడా నడుస్తోంది. సమయం, సందర్భాన్ని బట్టి వాటిపై నిర్ణయాలు ఉంటాయని సమాచారం.బయటకొచ్చిన ఆడియో సంభాషణల నేపథ్యంలో పార్టీకొచ్చిన మైలేజ్, బీజేపీకి ఎంతమేరకు నష్టం కలిగిందన్న అంచనాలను కూడా టీఆర్‌ఎస్ నేతలు వేసుకుంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ వ్యవహారం పాత్ర ఎంతవరకు ఉంటుందన్న దానిపైనా అంతర్గత మదింపు చేస్తున్నారు. మొయినాబాద్ ఫాంహౌసలో తీసిన వీడియోలో పూర్తి స్పష్టత లేకున్నా.. కొంతమేరకు బాగానే రికార్డు అయిందని అంటున్నారు. కొన్ని గంటల పాటు వీడియో రికార్డింగ్ జరిగినా.. అందులో సుమారు 80నిమిషాల వీడియో మాత్రమే కొంత స్పష్టంగా ఉన్నట్లు తెలిసింది. ఆ వీడియో కూడా అవసరాన్ని బట్టి బయటకొస్తుందని చెప్తున్నారు.

### ఆ నలుగురూ ప్రగతి భవన్‌లోనే

ఈ మొత్తం వ్యవహారంలో కీలకమైన ఆ నలుగురు ఎమ్మెల్యేలూ బుధవారం నుంచీ ప్రగతిభవన్‌లోనే ఉన్నారు. బయటకు వెళ్తే ఎవరో ఒకరు ఏదో అడగడం, మీడియా ప్రశ్నించడం వంటివి ఉంటాయి కాబట్టి.. అవేవీ లేకుండా, కేసులో కొన్ని అంశాలు ప్రజలకు చేరేవరకూ మౌనంగా ఉండడమే మేలన్న వ్యూహంతోనే వారిని అక్కడే ఉంచినట్లు సమాచారం. కేసీఆర్ శుక్రవారం కూడా ఇతర కీలక నేతలతో పాటు ఆ నలుగురు ఎమ్మెల్యేలతో (రోహిత్‌రెడ్డి, బాలరాజు, కాంతారావు, హర్షవర్ధన్‌రెడ్డి) చాలా సేపు చర్చించినట్లు తెలిసింది. సదరు ఎమ్మెల్యేలు స్వామీజీలతో మాట్లాడిన ఆడియో క్లిప్‌లను కూడా మరోసారి విని, అందులోని అంశాలపైన.. బయటికొచ్చిన రెండు ఆడియో క్లిప్‌ల ప్రభావం జనంలో ఎలా ఉందన్నదానిపైనా చర్చ జరిగింది. టీఆర్‌ఎస్ నేతలు మాత్రం ఈ వ్యవహారంపై ఎవరూ బయటకు మాట్లాడలేదు. బయటికొచ్చిన ఆడియోలే విషయాలన్నీ చెప్తున్నాయని.. ఇక తాము మాట్లాడాల్సిన అవసరం లేదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. పైగా కేసు విచారణలో ఉన్నందున మాట్లాడవద్దని కేటీఆర్ చేసిన విజ్ఞప్తిని గుర్తు చేస్తున్నారు. "ఆడియోల పని ఆడియోలు చేసుకుంటూ వెళ్తాయి. విచారణలో జరగాల్సింది జరుగుతుంది. ఇక మధ్యలో మేం మాట్లాడాల్సిన అవసరం లేదు" అని టీఆర్‌ఎసకు చెందిన ఒక మంత్రి వ్యాఖ్యానించారు. అయితే ఆడియోలపై బీజేపీ నేతల స్పందనలను మాత్రం విమర్శిస్తూ మాట్లాడాలని.. ఆడియోలలో వచ్చిన వ్యాఖ్యలు ఏం జరుగుతుందో చెప్తున్నాయి కాబట్టి వాటి ఆధారంగా బీజేపీని విమర్శించాలని.. నిర్ణయించారు. ఈ ఆడియోలపై మునుగోడు బహిరంగసభలో నేరుగా కేసీఆరే మాట్లాడతారని.. అప్పటిదాకా నేతలెవరూ మాట్లాడబోరని చెప్తున్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై న్యాయస్థానాల్లో జరుగుతున్న పరిణామాలు, కోర్టులో కేసులనూ సీఎం కేసీఆర్ నిశితంగా గమనిస్తున్నారని టీఆర్‌ఎస్ వర్గాలు పేర్కొన్నాయి.

# మెట్రో నుంచి ఇంటి వరకుఎలక్ట్రిక్ బండ్లు

(మొదటి పేజీ తరువాయి)



పరేడ్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ వద్ద ఎలక్ట్రిక్ ఆటో రిక్షాలను ప్రారంభించింది. నగరంలోని మెట్రో ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ ఉండటంతో ఈ సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం హైటెక్ సిటీ, దుర్గం చెరువు, రాయదుర్గ మెట్రో స్టేషన్‌ల నుంచి చుట్టు పక్కల సుమారు 5 కి.మీ పరిధిలో ఉన్న వారికి మెట్రో రైడ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవలను హెచ్ఎంఆర్ఎల్ ప్రాజెక్టు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ డీవీఎస్ రాజు, ఎల్ అండ్ టీ మెట్రో చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ మురళీవరదరాజన్, మెట్రో రైడ్ సీటీఓ కమన్ అగర్వాల్, మెట్రో రైడ్ సీఈఓ, సహ వ్యవస్థాపకులు గిరీశ్ నాగ్‌పాల్‌తో కలిసి ప్రారంభించారు.

### బేగంపేట మెట్రోపై సోలార్ ప్లాంట్

మెట్రో రైలు ద్వారా నిత్యం 4 లక్షలకు పైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అందులో భాగంగానే మెట్రో రైడ్ సంస్థ ఫస్ట్ అండ్ లాస్ట్ కనెక్టివిటీలో భాగంగా మెట్రో ప్రయాణికుల కోసం త్రిచక్ర, ద్వి చక్ర వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. బేగంపేటలో నిర్మించిన మెట్రో భవన్‌పై సుమారు 200 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ నిర్మాణం ద్వారా 70శాతం విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. మొత్తం మెట్రో రైలు ప్రాజెక్టులో చాలా చోట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవుతుండగా, అదంతా ఆయా స్టేషన్‌లు, ఇతర కార్యాలయాల్లోని అవసరాలకు వినియోగిస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టును గ్రీన్ మొబిలిటీ ప్రాజెక్టుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# రైతులకు రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు 25 లక్షల ఎకరాల భూమిని పంచితే, టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆ భూములను వెనక్కి లాక్కుంటోందని ఆరోపించారు. తాము గెలిచాక దళితులకు భూములపై పూర్తి హక్కులు కల్పిస్తామని చెప్పారు. చేనేత రంగంపై బీజేపీ ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం పాలించడం లేదని, ఒక రాజు పాలిస్తున్నాడని విమర్శించారు. ప్రజల నుంచి భూమి, డబ్బును ఎలా లాక్కోవాలన్న ధ్యాసే తప్ప.. వారికి మరో లక్ష్యం లేదని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్.. రోజూ సాయంత్రం ధరణి పోర్టల్ చూస్తారని, ఎవరెవరు ఎక్కడెక్కడ ఏమేం కొన్నారో చూస్తారని, ఆయన ఏం కొన్నాడో కూడా సాయంత్రానికి రిపోర్టు వస్తుందని ఎద్దేవా చేశారు. అయితే, ఎక్కడెక్కడ ఎవరెవరి భూములను సీఎం లాక్కున్నారో తనకు కూడా రోజూ రిపోర్టు వస్తుందని రాహుల్ చెప్పారు. రైతులకు ఇబ్బందిగా మారిన ధరణి పోర్టల్‌లో తప్పులను సరి చేసే బాధ్యతను కాంగ్రెస్ స్వీకరిస్తుందని హామీ ఇచ్చారు.

### ఆర్‌ఎసఎస్, బీజేపీ..

దేశంలో ద్వేషాన్ని, హింసను ప్రేరేపిస్తుంటే, టీఆర్‌ఎస్ వారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని ఆరోపించారు. బీజేపీ ఏం ఆశిస్తే దాన్ని టీఆర్‌ఎస్ చేసిపెడుతుందని, సభల్లో ప్రవేశపెట్టే బిల్లులకు మద్దతిస్తుందన్నారు. టీఆర్‌ఎస్, బీజేపీ ఒక్కటేనని, ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. దేశంలో పెరిగిపోతున్న హింస, ద్వేషా న్ని అంతం చేసేందుకే తాము భారత్ జోడో యాత్ర చేపట్టామని స్పష్టం చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతోపాటు ధరలను నియంత్రించడమే తమ ముందున్న లక్ష్యమని తెలిపారు.



"యాత్రలో నడుస్తున్న కొద్దీ నాకు ఉత్సాహం వస్తోంది. ఇలా ఎందుకవుతుందో మొదట్లో అర్థం కాలేదు. తర్వాత పరిశీలిస్తే ఒక నిజం తెలిసింది. ప్రజలందరూ వారి శక్తిని నాకు ఇస్తున్నారు. అందువల్లే నాకు అలసట, నీరసం రావడం లేదు. మీ అందరి ప్రేమ, మద్దతు, శక్తితో నేను నడుస్తున్నా" అని రాహుల్‌గాంధీ వివరించారు. కాగా, జనం ఘోష వినేందుకే రాహుల్ భారత్‌జోడో యాత్ర చేపట్టారని కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ తెలిపారు. ఇది సాధారణ యాత్ర కాదని, సమస్త సమాజంతో సంభాషణ జరిపేందుకు ఉద్దేశించిన మహా ఉద్యమమని పేర్కొన్నారు. పలు సంఘాల నాయకులు వందలాది సమస్యలను రాహుల్ దృష్టికి తెస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్, కార్యదర్శులు వంశీచంద్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

### రాహుల్‌కు మీడియా కవరేజీ రాకుండా కుట్ర: షబ్బీర్

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు మీడియా కవరేజీ రాకుండా, జనంలో చర్చ లేకుండా చేయాలని టీఆర్‌ఎస్, బీజేపీ కుట్ర పన్నాయని మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోప్లాపూర్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యేలను కొనే సంస్కృతిని టీఆర్‌ఎస్ ప్రారంభించిందని, ఇప్పుడు బీజేపీ అదే పని చేస్తోందని దుయ్యబట్టారు. బీజేపీకి అమ్ముడుపోవడానికి సిద్ధమైన నలుగురిలో ముగ్గురు కాంగ్రెస్ నుంచి గెలిచి టీఆర్‌ఎసకు అమ్ముడుపోయిన వారేనని గుర్తు చేశారు. కేసీఆర్‌కు ప్రజాస్వామ్య వ్యవస్థలపై విశ్వాసం లేదని, డబ్బుతో ఏదైనా చేయవచ్చని భావిస్తున్నారని ఆయన అన్నారు.



## సదర్ మేళా ప్రారంభించిన కౌన్సిలర్

భువనగిరి, వార్త మిర్రర్ : భువనగిరి పట్టణంలో 8వ వార్డులో సదర్ ప్రారంభిస్తున్న కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రత్యేకంగా చాటాలనే ఉద్దేశంతోనే సదర్ లోని ఒక సెంటర్ అట్రాక్షన్ ఉండాలని ఉద్దేశంతోనేఈ సంవత్సరం కూడా భువనగిరి నుంచి జంఖన్న గూడెం శ్రీనివాస్ ఆధ్వర్యంలోని సదర్ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎనిమిదవ వార్డ్ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి, కో ఆప్షన్ సభ్యులు ఇట్టబోయిన సభితగోపల్, ఇట్టబోయిన పావని, సుదర్శన్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీకీ రాచకొండ గిరిజన పోడు భూముల సమస్యలు చెబుతున్న గిరిజనులు

యాదాద్రి వార్త మిర్రర్ : సంస్థన్ నారాయణపురం మండలం రాచకొండ గిరిజన పోడు భూముల సమస్యలు తెలుసుకుంటున్న రాహుల్ గాంధీ రాచకొండ గిరిజనులతో కొద్దిసేపు గడిపారు చాలా విషయాలు అడిగి తెలుసుకున్నారు రాహుల్ గాంధీ



## భువనగిరి మార్గం మధ్యలో బండి సంజయ్

భువనగిరిఅక్టోబర్ 28, వార్త మిర్రర్ : ఈరోజు BJP రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ యాదగిరిగుట్ట వెళ్తున్న మార్గ మధ్యలో భువనగిరి నియోజక వర్గంలోకి ప్రవేశిం చిన సందర్భంగా శాలువా కప్పి వారిని ఆహ్వానించిన BJP నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ మరియు ఇతర BJP నాయకులు కార్యకర్తలు.



## మానవత్వాన్ని చాటుతున్న ఐక్యత ఫౌండేషన్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### ప్రయాణికుల కోసం కుర్చీలు ఏర్పాటు

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 28 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కల్వకుర్తి పట్టణంలో బస్టాండ్ లో ప్రయాణికుల కుర్చీలు ఏర్పాటు చేసిన ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి ఆర్టీసీ బస్సు స్టేషన్ ఆవరణలో ప్రయాణికుల కోసం ఐదు సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ప్రయాణికులు ఇలాంటి ఇబ్బందులు పడకుండా సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీకాంత్,ఎస్ ఎం రాములు,ఆర్టీసీ సిబ్బంది మల్లయ్య,పాపయ్య,గోపాల్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గణేష్,హసన్,షఫీ బాబా,తాంద్ర శేఖర్,పాలాది శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు




## టీ అడ్డాను ప్రారంభించిన బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి

### జడ్పీటిసి ఉప్పల వెంకటేష్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 28 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి వాస్తవులు పాము హరీష్ మేక రాజు ల టీ అడ్డా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తలకొండపల్లి జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్ హైదరాబాద్ చంపాపేట్ లో టీ అడ్డా ప్రారంభ తదనంతరం హరీష్ రాజు హాలో ముఖ్య అతిథులను శాలువతో సన్మానించారు

# అనారోగ్యంతో మృతి చెందిన చేన్నమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వార్త మిర్రర్ అక్టోబర్ 28 : కల్వకుర్తి నియోజకవర్గ ఆమనగల్ మండలం చింతలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చెన్నమ్మ చింతలపల్లి గ్రామ యువకుడు కొప్పు మహేష్ ద్వారా తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ చెన్నమ్మ కుటుంబానికి 5000 రూపాయలు మానవత్వానికి మారుపేరు ఎక్కడ ఆపద ఉందంటే అక్కడ ముందుగా నిలిచే వ్యక్తి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన ట్రస్టు సభ్యుల ద్వారా ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్ చింతలపల్లి గ్రామ సర్పంచ్ యాదయ్య వెంకటయ్య కొప్పు పెద్ద బాలయ్య బాల్ జంగయ్య లక్ష్మయ్య కోప్పుఅశోక్ మంద జంగయ్య కృష్ణయ్య రాములు సాయి పాల్గొన్నారు.

# శాంతి భద్రతల నిర్వహణయే ప్రధాన లక్ష్యం

### డి.ఎస్.పి బి మోహన్ కుమార్.. రక్షక బట నిలయంలో రికార్డుల పరిశీలన




నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ 28/10 : తెలకపల్లి ప్రజల శాంతిభద్రతలే పోలీసుల ప్రధాన కర్తవ్యం అని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి బి మోహన్ కుమార్ అన్నారు వార్షిక తనిఖీ లో భాగంగా శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని రక్షక బటనిలయానికి చేరుకున్న వారు రక్షక బటనిలయంలోని రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారక్షణలో ప్రజలు రక్షకబటలకు తమ సహకారాన్ని అందించాలని కోరారు అప్పుడే వారికి కావాల్సిన న్యాయాన్ని అందించడానికి వీలవుతుందని నేరాలను అదుపు చేయవచ్చని సూచించారు అనంతరం సివిల్ క్రిమినల్ సంబంధించిన ఫైళ్లను పట్టుబండ వాహనాలను పరిశీలించారు ప్రతి ప్రతి రక్షక భటుడు ప్రజలకు అందుబాటులో ఉండి మండలంలోని వివిధ గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని కోరారు. స్థానిక ఎస్సై వి ప్రదీప్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

### చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 28 : నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంటల బాల్ రాజ్ అనారోగ్యానికి గురై మృతి చెందారు మృతుని కుటుంబ సభ్యులను శుక్రవారం ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ పరామర్శించి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందజేసిన 5.000/రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. మృతుని కుటుంబానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని ఏమాత్రం అధైర్యపడకూడదనిబి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీను, ముదిరాజ్, తంబాలు గంటల శ్రీకాంత్ ఫౌండేషన్ సభ్యులు కొండల్ మహేష్ నాయక్ తో పాట తదితరులు ఉన్నారు

# యువతను మోసం చేస్తున్న బీజేపీని ఓడించాలి



రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 28 : కేంద్రంలో BJP ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను భారతదేశ యువత గమనిస్తున్నదని, ఈ విధానాల పట్ల యువత రాజకీయంగా ఒక స్పష్టమైన అవగాహనతో ఉండాలని, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి నవంబర్ 3వ తేదిన ఉప ఎన్నికలు జరుగనున్నాయని, ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ని ఓడించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు తెలిపారు.మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా AIYF రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చండూరు చౌరస్తా వద్ద "యువత ను మోసం చేస్తున్న బీజేపీ ని ఓడించాలి" అనే కరపత్రాన్ని విడుదల చేయడం జరిగిందిలి. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలో BJP ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలను భారతదేశ యువత గమనిస్తున్నదని, ఈ విధానాల పట్ల యువత రాజకీయంగా ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నారని వారు అన్నారు.రాష్ట్రంలో %దీజీ% ఈ మునుగోడు నియోజవర్గ ఉప ఎన్నికల ద్వారా పాగా వేసి తెలంగాణ రాష్ట్రమంతటా విస్తరించాలని కుటిల ప్రయత్నం చేస్తున్నది. ఈ ప్రయత్నాలకు అడ్డకట్ట వేయల్సిన అవసరం యువతపై ఉన్నదని వారు ఉద్ఘాటించారు.ఈ ఎన్నికలు 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి %జూ×% మద్దతితో గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేసాడని,ఇంకా ఒక సంవత్సరం కాలపరిమితి ఉండగానే %దీజీ% తో లాలూచీ పడి 18,000 కోట్ల రూ?ల కాంట్రాక్ట్ పొంది, శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేసిన నేపథ్యంలో తిరిగి వస్తున్న ఉప ఎన్నికలని వారు అన్నారు.ఈ ఎన్నికలు పూర్తిగా అప్రజాస్వామికంగా అనేక అవినీతికర చర్యలకు పాల్పడుతున్న %దీజీ%కి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం మునుగోడు యువతపై ఉన్నదని వారు స్పష్టంచేశారు. మత విద్వేషాలు రెచ్చగొడుతూ యువతను మోసం చేస్తున్న బీజేపీ ని ఓడించాలని వారు కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. CPI, CPM పార్టీలు బలపర్చిన %ు=ా% అభ్యర్థి "కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి" కి కారు గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని AIYF తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ విజ్ఞప్తి చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ చండూరు మండల కార్యదర్శి గడ్డం నవీన్,ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. సత్య ప్రసాద్, ఆర్. బాలకృష్ణ, సల్మాన్ బేగ్,చైతన్య యాదవ్,సతీష్, రాకేష్, మహేష్,బరిగల మహేష్,తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై వెబినార్ సదస్సు నిర్వహించిన అదనపు ఎస్పీ వి. శ్రీనివాసులు



భూపాలపల్లి : వార్త మిర్రర్ : జిల్లా షీ టీమ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాల పై వెబినార్ సదస్సు కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించగా, అదనపు ఎస్పీ వి. శ్రీనివాసులు హాజరయ్యి, జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పి వి శ్రీనివాసులు మాట్లాడుతూ. ప్రస్తుత సమాజంలో రకరకాల నేరాలు జరుతున్నాయని, ప్రజలు అన్ని మోసాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మోసపోయాక బాధపడేబదులు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మంచిదని అన్నారు. జిల్లా లోని వివిధ పాఠశాల విద్యార్థులతో వెబినార్ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి, బ్యాంక్ ఫ్రాడ్స్ ఏ విధంగా జరుగుతున్నాయి,'ఆన్లైన్లో మోసం జరిగినప్పుడు పోలీస్ వారికి ఏ విధంగా కంప్లెంటు ఇవ్వాలి, ఎలాంటి వెబ్సైటు లింకులను కూడా ఎప్పుడు ఓపెన్ చేయకూడదు, మొబైల్ ఫోన్లు వాడే వారు ఎటువంటి ఓ.టి.పి లు ఇతరులకు తెలియజేయరాదని అలా తెలియజేసినట్లయితే తమ వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే చాలా మంది చదువుకున్నవారే సైబర్ నేరాలకు గురవుతున్నారనీ, 'ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా ఎక్కువ జరుగుతున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియా యాప్ స్ (apps) పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు ఎస్పి కోరారు.అలాగే షీ టీం ప్రత్యేకించి మహిళల కోసమే ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు ఎలాంటి ఆపదలో ఉన్న అత్యవసర పరిస్థితుల్లో వెంటనే షి టీం ఫోన్ నంబర్ 9440904730 కూ గానీ 100 కు గాని ఫోన్ చేయాలని అదనపు ఎస్పీ శ్రీనివాసులు సూచించారు. మహిళలు, బాలికల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తించిన మరే ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా ఇబ్బందులు కల్గించిన, తప్పుగా ప్రవర్తిన్చిన కఠినమైనన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు ఎస్పి శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ ఇంఛార్జి ఇన్స్పెక్టర్ అజయ్, ఎస్సై. శ్రీలత, సఖి అడ్మినిస్ట్రేటర్ గాయత్రి, కేస్ వర్కర్ మాధవి, ప్రిన్సిపాల్ ఎం. ఎస్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంచుతూ విద్యాప్రగతికి దోహదపడాలి

### మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి



హుజూర్ నగర్ అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుజూర్ నగర్ నందు ఎఫ్ ఎల్ ఎన్ మండల స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నోడల్ అధికారి బీర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థుల హాజరు శాతం పెంచుతూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడాలని, విద్యా వ్యవస్థలో తొలిమెట్టు కార్యక్రమం ప్రారంభమైనదని విద్యార్థులకు కనీస సామర్థ్యాలు రావడానికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని, ఉపాధ్యాయులందరూ పీరియడ్ ప్లాన్లు విద్యార్థుల ప్రగతి రికార్డులు రిజిస్టర్లు నిర్వహించాలని ఈ కార్యక్రమంలో పాఠశాలలను వివిధ స్థాయి అధికారులు సందర్శిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మోడల్ ఆఫీసర్లు నలబోలు శ్రీనివాసరెడ్డి, ఈ.కోటిరెడ్డి, సి ఆర్ పి లు సైదులు, బ్రహ్మం, రమేష్ వివిధ ప్రాథమిక స్థాయి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.






## బిజెపి టిఆర్ఎస్ హామీలన్నీ పచ్చి అబద్ధాలే !

### స్వతంత్ర అభ్యర్థి కందండి మణిపాల్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి టీఆర్ఎస్ కేంద్రాన్నిధుల నుంచి రాష్ట్ర నిధుల నుంచి భారీ నిధులతో మునుగోడు అభివృద్ధి చేస్తామని మునుగోడు ప్రజల్ని మోసం చేస్తున్నారని అన్నారు మునుగోడు ప్రజలు చైతన్యవంతులు అని బిజెపి టీఆర్ఎస్ హామీలను ప్రజలు నమ్మరని అన్నారు స్వతంత్ర అభ్యర్థిని గెలిపించి ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.



## మద్యం డబ్బుకు ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా చైతన్యపరచాలి: నాటి మల్లేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డబ్బు మద్యం తో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని టీఆర్ఎస్ మోసాలను అరికట్టి ప్రజలను చైతన్య పరచాలని టిఆర్ఎస్ ఆగడాలని అరికట్టాలని సమావేశంలో సూచించారు ఈ సమావేశంలో బూత్ కమిటీ ఇన్చార్జిలు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## కూసుకుంట్ల గెలుపుతోనే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి



రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 28 : ఈరోజు గట్టుప్పల్ మండలం కొట్టాల గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం బైక్ ర్యాలీ నిర్వహించినట్టు టిఆర్ఎస్ కొట్టాల గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం రాజు గౌడ్ తెలియజేశారు. దాదాపు 150 మందితో బైక్ ర్యాలీ నిర్వహించినట్టు రాజు గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొన్నారని రాజు గౌడ్ అన్నారు వీరితో పాటు గట్టుప్పల, తెరటుపల్లి, కొట్టాల గ్రామాల నుంచి టిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అని జనగాం రాజు గౌడ్ తెలిపారు



## మునుగోడు లో పాల్వాయి స్రవంతి గెలుపు తథ్యం

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 28 : చౌటుప్పల్ మండలం సింగరాయ చెరువు గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించినట్టు జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి తెలియజేశారు ఈ మధ్యన జరిగిన ఒక సర్వేలో టిఆర్ఎస్కు 37 శాతం, కాంగ్రెస్కు 34 శాతం, బిజెపికి 28 శాతం అని తేట తెల్లం అయ్యింది, 34 శాతం ఉన్న కాంగ్రెస్ను 40 శాతం వరకు తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని కచ్చితంగా గెలిపించుకొని తీరుతామని నరేందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి ప్రజలలో ఆదరణ పెరుగుతుందని పాల్వాయి స్రవంతి గెలుపు తథ్యమని నరేందర్ రెడ్డి చెప్పారు ఈరోజు ప్రచారంలో నల్ల గోవర్ధన్ రెడ్డి మంద వెంకటరెడ్డి మంద రాజు నల్ల నరేందర్ రెడ్డి నేవూరి మహేందర్ రెడ్డి బోరం వెంకటరెడ్డి చప్పిడి దామోదర్ రెడ్డి యాట నాగరాజు బోరం వెంకటరెడ్డి యాట ముత్యాలు నీళ్ల రామస్వామి పగిళ్ల మల్లమ్మ పగిళ్ల పద్మా రెడ్డి యాట గోవర్ధన్ యాట నరసింహ చప్పిడి పద్మ యాట మంజుల

## యాదాద్రి సన్నిధిలో తడి బట్టలతో ప్రమాణం చేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ కుమార్





యాదాద్రి వార్త మిర్రర్ : ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారంలో బిజెపి ప్రమేయం లేదని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి సన్నిధిలో తడి బట్టలతో ప్రమాణం చేసిన బండి సంజయ్.

## మునుగోడు ఆడబిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 28 : మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తో కలిసి డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పందుల వెంకట్ గౌడ్ మర్రిగూడం మండలం లోని ఒట్టిపల్లి, భట్లపల్లి, మర్రిగూడం, కొండూరు గ్రామాలలో ప్రతి గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ మీ ఇంటి అడబిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మునుగోడు బిడ్డలను గుండెలో పెటుకొని చూసుకుంటానని ప్రతి ఒక్కరికని పెరు పేరున విన్నవించుకోవడం జరిగింది. రాజగోపాల్ రెడ్డి కి ప్రభాకర్ రెడ్డి కి అవకాశం ఇచ్చి చూశారు కానీ మీరు ఇచ్చిన ఓట్లని తాకట్టు పెట్టి కావాలని 22 వెయిల కోట్లకు అమ్ముకున్నాడు కాబట్టే ఈ ఉప ఎన్నికలు తీసుకొచ్చాడు. మళ్ళీ నమ్మి ఓటు వేస్తే మనల్ని కూడా అమ్ముకుంటాడు కాబట్టి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మహిళలు బారి సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్‌ని గెలిపిస్తాయి

### జైకేసారం ఎన్నికల ప్రచారంలో... సర్పంచ్ మనీష్



వార్తా మిర్రర్, యాదాద్రి : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు, వడాయి గూడెం సర్పంచ్ గుండు మనీష్ కుమార్ తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ వడాయిగూడెం టిఆర్ఎస్ నాయకులతో కలసి జైకేసారం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ ప్రచారంలో టిఆర్ఎస్కు విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పదిమందిలో ఏడు మందికి అందాయని తిరిగి టిఆర్ఎస్ ని ప్రజలు కోరు కుంటున్నారని అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయం ఖాయమని టియు డబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం అక్కడే ప్రచారం కొనసాగిస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుతో కలిసి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రపక్షమైన సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కళ్లెం క్రిష్ణ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు బబ్బూరి పోశెట్టి గౌడ్, జక్కుల చంద్రయ్య యాదవ్, ముద్దసాని వెంకటేష్ గౌడ్, నీల పోశెట్టి గౌడ్, బబ్బూరి సురేష్ గౌడ్, నోముల నర్సింహ్మ యాదవ్, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు

**కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి**

**18,000 కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసం బీజేపీలో చేరి ఉప ఎన్నికకు కారణమైన రాజగోపాల్ రెడ్డిని ఓడించి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి**

**దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



నాంపల్లి అక్టోబర్ 28 వార్తా మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు గడపగడపకు చేరుతున్నాయి టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా నాంపల్లి మండలం చిట్టెంపాడ్ గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వచ్చేనెల 3న జరగనున్న మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. 18,000 కోట్ల రూపాయల కాంట్రాక్టు కోసం బీజేపీలో చేరి ఉప ఎన్నికకు కారణమైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని బీడు భూములన్నీ సస్యశ్యామలమయ్యాయని అన్నారు. నిబద్ధత ఉన్న కార్యకర్తలకు టీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ లోని జలదృశ్యంలో టీఆర్ఎస్ పార్టీని ప్రారంభించినప్పుడు అనేక మంది ఉద్యమకారులు టీఆర్ఎస్ కు అండగా నిలిచారనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చిన్న మొక్కలా ప్రారంభమైన గులాబీ పార్టీ మహా వృక్షంలా మారిందని అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం తీసుకున్న కార్యకర్త ప్రమాదవశాత్తూ మృతిచెందినట్టయితే బాధిత కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేసి గులాబీ పార్టీ బాసటగా నిలుస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతున్నారని అన్నారు. అందుకే, యువత పెద్ద సంఖ్యలో టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలెవరికైనా ఏ ఆపద వచ్చినా ఆదుకుంటున్నారని అన్నారు. 2001, ఏప్రిల్27న ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీ గడిచిన 20 ఏండ్లలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కార్యకర్తలను ఆదుకునే స్థాయికి ఎదిగిందని అన్నారు. ఎన్నిక ఏదైనా టీఆర్ఎస్ దూకుడు ప్రదర్శిస్తోందని అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీఆర్ఎస్ పార్టీ పని చేస్తున్నదన్నారు. త్యాగాల పునాదులపై ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, దళిత బంధు, ఆసరా పెన్షన్, ఓవర్సెస్ స్కాలర్షిప్ వంటి పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. అంతేగాకుండా, గ్రామాల్లో నిర్మిస్తున్న వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లను ప్రభుత్వం అందజేస్తున్నదని చైతన్యపర్చాలని కోరారు. ప్రతీ గ్రామంలో రైతులను విజ్ఞానవంతులుగా చేసేందుకు రైతు వేదికలను ప్రభుత్వం నిర్మించిందని చెప్పాలని కోరారు. పేదింటి అడబిడ్డల పెండ్లి కోసం కల్యాలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్స్ అందజేస్తున్నదని అన్నారు. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చి మౌళికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మైనార్టీలు అండగా ఉండాలి: ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 28 : మునుగోడు నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం చేస్తు మైనార్టీ ముస్లింలకు కుసుగకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మీ తోడు మీ అండ కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విజ్ఞప్తి చేశారు నారాయణపురం మండలం జనగాం గ్రామంలో శుక్రవారం మసీదులో ప్రార్థన ముగిసిన అనంతరం మైనార్టీలను ఎమ్మెల్యే కలిశారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు





## మునుగోడు ఆడబిడ్డ పాల్వాయి స్రవంతిని గెలిపించుకుందాం

### కేతావత్ భీల్యా నాయక్, ప్రకాష్ రెడ్డి

మర్రిగూడ అక్టోబర్ 28 వార్త మిర్రర్ : టీపిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నాయకులు కేతావత్ భీల్యా నాయక్ శుక్రవారం నాడు మర్రిగూడ మండలం శివన్నగూడ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంథని శాసన సభ్యులు శ్రీధర్ బాబు తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నియోజకవర్గం లొ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపును కోరుకుంటున్నారని, మునుగోడులో గోవర్ధన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే నిదర్శనం అని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకునే బాధ్యత మునుగోడు ప్రజలపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గోవర్ధన్ రేడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యలగూడెం గ్రామంలో వినూత్న ప్రచారం

రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 28 : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తుండగా ఒక వింత జరిగినట్టు కొయ్యలగూడెం ఇంచార్జ్ కుసుమ సతీష్ బాబు, యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షుడు కరిమికొండ అశోక్ తెలియజేశారు. ప్రచారం చేస్తున్న క్రమంలో ఒక గంగిరెద్దుల వారు అక్కడికి వచ్చి బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని చదువుకున్న యువకులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చాలామంది పేదవారికి కరోనా సమయంలో సహాయం అందించారని తన వంతుగా స్వచ్ఛందంగా 1116/-రూపాయలు విరాళం అందజేస్తున్నానని, కరోనా సమయంలో రాజగోపాల్ రెడ్డి సహాయం నాకు అందిందని అందుకోసం కృతజ్ఞతగా నా వంతు సహాయం చేస్తున్నానని ఆ గంగిరెద్దుల అబ్బాయి చెప్పినట్టు అశోక్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు ప్రచారంలో పాల్గొన్నారు అని అన్నారు



## టిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు


సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్: మండలంలోని వెంకంభావి తండా బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ కరంటోతు మోత్యా నాయక్ తో పాటు పదిమంది కార్యకర్తలు గుడిమల్కాపురం ఇన్చార్జ్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగ నాయక్, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ శివరాత్రి కవిత సాగర్,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలు నాయక్,శ్రీను,రఘు తదితరులు పాల్గొన్నారు

# వడ్డెర కులస్తులను గుర్తించింది సీఎం కేసీఆర్

### టిఆర్ఎస్ కి మద్దతు..పలు సమస్యలపై మంత్రికి వినతి..

### వడ్డెర ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ రాజు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్: వడ్డెర కులుస్తులను గుర్తించి సమాజంలో గౌరవ స్థానం కల్పించింది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని కొనియాడారు.వడ్డెర ఆత్మగౌరవ ట్రస్ట్ భవన సముదాయ చైర్మన్ సత్యనారాయణ రాజు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో ఆయన టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్ల సంక్షేమానికి కృషిచేసిందని అన్నారు. ప్రమాదవశాత్తు చనిపోతే 2 లక్షల నుండి 6 లక్షలకు ఎక్స్గ్రేషియా తెలంగాణ ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతు ప్రకటించి ఆయన విజయానికి కృషి చేస్తామని అన్నారు. అనంతరం వడ్డెర సంఘం నాయకులు పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి పలు సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శివరాత్రి విద్యాసాగర్, హరికృష్ణ, ఆలకుంట హరి, ఆయిలమల్లు, ఎత్తరి అంతయ్య పాల్గొన్నారు





## కొయ్యలగూడెం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వార్త మిర్రర్ అక్టోబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డ్ ఇంచార్జ్ లు, గ్రామ పెద్దలతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎన్నికల విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమాజం మొత్తం టిఆర్ఎస్ వెంటే ఉంది: మునుగోడు లో విజయం గులాబీ దే

### యాదాద్రి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలామెట్ల శ్రీహరి



యాదాద్రి వార్త మిర్రర్ : బీసీల అభ్యున్నతికి గతంలో ఏ ప్రభుత్వము చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని బీసీ సమాజం మొత్తం టిఆర్ఎస్ వెంటే ఉంటుందని అన్నారు రాష్ట్రంలో బీసీలకు ఎంతోమందికి రాజకీయ అవకాశం కల్పించిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అన్నారు మునుగోడు ఎన్నికల్లో బీసీల మద్దతుతోనే గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు



## పాల్వాయి స్రవంతి హస్తం గుర్తుపై అందరూ ఓటు వేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి

వార్త మిర్రర్ అక్టోబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు మర్రిగూడ మండలంలో ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న క్లస్టర్ ఇంచార్జి టిపిసిసి ప్రతినిధి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ పాల్వాయి స్రవంతి హస్తం గుర్తుపై అందరూ ఓటు వేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని, డబ్బు అహంకారంతో విర్రవీగుతున్న రెండు పార్టీల అభ్యర్థులకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.



### మునుగోడు ఉప ఎన్నికలో కూసుకుంట్లను

## భారీ మెజార్టీతో ఆశీర్వదించండి

### బీఆర్ఎస్ అభ్యర్థితో ఎన్నికల ప్రచారం, రోడ్ షోలో ఎమ్మెల్యేలు

వార్త మిర్రర్ అక్టోబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు నియోజకవర్గం పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఈరోజు ఎమ్మెల్యేలు కేపి వివేకానంద్, మెతుకు ఆనంద్, భాస్కర్ రావు మరియు సీపీఐ నాయకురాలు మల్లు లక్ష్మి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షో చేసి కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కోమటిరెడ్డి అసలు ఎందుకు రాజీనామా చేశాడో.. ఓటు వేసే ముందు ఒక్కసారి ప్రజలు ఆలోచించాలన్నారు. కేవలం కాంట్రాక్టుల కోసం పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డికి ఓటేస్తే మోరీలో వేసినట్లేనని అన్నారు. నాలుగేండ్ల కష్టాన్ని తీర్చుకునే అవకాశం మునుగోడు ప్రజలకు వచ్చిందని, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉన్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో సబ్బండ వర్గాలు కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాయని, దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు ప్రజలంతా అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు చైతన్యవంతంతో విపక్షాలు ఓట్ల కోసం ఇచ్చే డబ్బు, మద్యానికి లొంగకుండా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోస్టల్ కవర్ విడుదల

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 28..ఈరోజు వనస్థలిపురంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఆచార కొండ లక్ష్మణ్ బాబు బ్రిటిషన్లకు వ్యతిరేకంగా భారత్ మాతాకీ జై అని పిలుపునిచ్చారు అని ఈ కార్యక్రమని ఒక ప్రభుత్వ కార్యక్రమం లాగా కాకుండా కొండ లక్ష్మణ్ బాపూజీ అభిమానుల కార్యక్రమంగా జరుపుకోవాలని కోరాను కొండ లక్ష్మణ్ బాపూజీ నాలుగు రకాల ఉద్యమం చేశారు మొదట నిజాం కు వ్యతిరేకంగా రజాకారులకు వ్యతిరేకంగా ఆర్య సమాజ్ నేతృత్వంలో ఉద్యమం చేపట్టారు రెండవ ఉద్యమంలో 1969 తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మొదటి దశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. వారు గతంలో ఉద్యమకారుడుగా శాసనసభ్యుడిగా రాష్ట్ర మంత్రిగా డిప్యూటీ స్పీకర్ గా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న టువంటి వ్యక్తి నేడు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు మీద పోస్టల్ స్టాంప్ ను తెలంగాణ పద్మశాలి సంఘం తరపున అంకితం చేస్తునాను అన్నారు. ఈ కార్యక్రమానికి ఓ బి సి మోర్చా జాతీయ అధ్యక్షుడు కే లక్ష్మణ్ గారిని ఓబిసి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఏలే భాస్కర్ గారిని బిజెపి సీనియర్ నాయకులు వన్నాల శ్రీరాములు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ పద్మశాలిసంఘం అధ్యక్షులు మేడం బాబురావు జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ నారాయణపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్



## భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద, మైనంపల్లి హన్మంత్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆశీర్వాదం తీసుకొని ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలపడం జరిగింది, పెద్దలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అలాగే బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీల ప్రజలు, సంక్షేమ సంగం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భౌరంపేట్ గ్రామ నాయకులు, యువకులు, ప్రజలందరు ఈరోజు వారి కార్యాలయం వద్ద కలిసి ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.






## కొయ్యలగూడెం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

చౌటుప్పల్ వార్తమిర్రర్ : మునుగోడు నియోజకవర్గం కొయ్యలగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డ్ ఇంచార్జ్ లు, గ్రామ పెద్దలతో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఎన్నికల విషయంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీలో భారీ బైక్ ర్యాలీ



రంగారెడ్డి వార్త మిర్రర్ అక్టోబర్ 28 : ఈరోజు చండూరు మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ,ప్రభుత్వ విప్ బాల్క సుమన్ , ఆరూరి రమేష్ లి లిఎమ్మెల్సీ, ఎల్ రమణ , సమక్షంలో తెరాస అభ్యర్థి కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకై చండూరు మున్సి పల్ కేంద్రంలో సుమారు2500బైక్ ల తో భారీ ఎత్తున బైక్ ర్యాలీ ని తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో లిచండూరు మున్సిపల్ చైర్ పర్స న్ తోకల చంద్రకళ వెంకన్న పాల్గొన్నారు మరి యు వారితో కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్ , కోడి వెంకన్న , కొంరెడ్డి యాదయ్య చిలుకూరి రాధిక శ్రీనివాస్ టిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు భూత రాజు దశరథ మరియు సిపిఎం నాయకులు మందడి నర్సింహా రెడ్డి నల్పరాజు సతీష్ ,సిపిఎం నాయకులు బొట్టా శివ తెరాస ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## మొఖం మోడీది.. ప్రచారం ఏనుగుది..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : పిల్లలకు ఎన్నికలంటే ఒక సరదా అయ్యింది వాళ్ల తల్లిదండ్రులు ఉపాధి లేక ప్రచారాలకు వెళ్తూ ఉపాధి కల్పించుకుంటున్నారు పిల్లలు మాత్రం ప్రచార రథాలు పల్లెలోకి రాగానే ఇలా అన్ని గుర్తులను వేసుకొని తెలిసి తెలియని వయసులో ప్రచారాల పనిలో బిజిగా ఉంటున్నారు.





## బండి సంజయ్‌కి సంస్థాన్‌లో ఘనస్వాగతం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ మర్రిగూడెం నుండి యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రమాణం చేయడానికి వెళ్తు సంస్థాన్ నారాయణపురం లో ఆగి కార్యకర్తలకు అభివాదం తెలిపారు అనంతరం ఆయనను ఘనంగా బీజేపీ కార్యకర్తలు సన్మానించారు.



## ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేస్తాం : మంత్రి మల్లారెడ్డి

చౌటుప్పల్ వార్త మిర్రర్ : చౌటుప్పల్ మండలం రెడ్డి బాయ్ గ్రామంలో మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంభించి టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బైక్ ర్యాలీగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం చేస్తున్న ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 28 : మునుగోడు నియోజకవర్గ సంస్థాన్ నారాయణపూర్ మండల్ జనగామ గ్రామపంచాయతీ ఇంచార్జ్ కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గారి పిలుపు మేరకు సిపిఐ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మండల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పునుగుంటి అర్జున్ రావు ఆమనగల్ వైస్ ఎంపీపీ అనంత్ రెడ్డి జనగామ నాయకులు సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## టీ పాయింట్ ప్రారంభోత్సవంలో గోలి శ్రీనివాస్ రెడ్డి ఉప్పల వెంకటేష్

వార్త మిర్రర్ హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి వాస్తవ్యులు పాము హరీష్ మేక రాజు టీ అడ్డా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హైదరాబాద్ చంపాపేట్ లో టీ అడ్డా ప్రారంభం చేశారు ప్రారంభ తదనంతరం హరీష్ రాజు ముఖ్య అతిథులను శాలువతో సన్మానించారు




## ఏబీవీపీ నూతన నగర కార్యదర్శిగా మాడవేణి సునీల్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 28 : అఖిల భారతీయ విద్యార్థి కోరుట్ల పట్టణం కమిటీ ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా విభాగ్ సంఘటన మంత్రి రాజు సాగర్ పాల్గొని మాట్లాడటం జరిగిందిఆయన మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ 1949 స్థాపించిన నుండి అనేక విద్యారంగ సమస్యల పైన ఉద్యమాలు చేసిందని విద్యార్థి పరిషత్ విద్యారంగ సమస్యలు కాకుండా సామాజిక సమస్యల పైన ఉద్యమాలు చేస్తుందని జ్ఞానం శీలం ఏకత తో విద్యార్తిలందరిని జాతీయత భావం దేశభక్తి వైపు నడిపిస్తున్న ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని ఆయన తెలియజేశారు. నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగిందాని ఆయన తెలిపారు నగర కార్యదర్శి:మాడవేణి సునీల్ నగర ఉపాధ్యక్షులుగా: ప్రణయ్, ఆదిత్య, శివకుమార్. నగర సంయుక్త కార్యదర్శులుగా సాయి చందు, శ్రవణ్, మానస. గర్ల్స్ కన్వీనర్ భావన కో కన్వినర్ రుచిష్య, స్టూడెంట్ ఫర్ దేవోలెప్మెంర్ కన్వీనర్:-మహాదేవ్, స్టూడెంట్ ఫర్ సేవ ఇంచార్జి సంజీవ్, స్పోర్ట్స్ ఇంచార్జి అజయ్ సభ్యులుగా అజయ్, భారత్, మణిదీప్, సౌమిత్, నిఖిల్, మహేందర్, అక్షయ్. తెలిపారు.



## ఘనంగా మెట్ పల్లీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దిన్ పాషా జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 28 : మెట్పల్లి పార్టీ కార్యాలయం లో జరిగిన ఈ జన్మదిన వేడుకల లో పార్టీ సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ చంద్, కొమిరెడ్డి విజయ ఆజాద్, పాల్గొని కేక్ కట్ చేశారు .అనంతరం కొమిరెడ్డి కరంచంద్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీ రైసోద్దీన్, కంతి హరికుమార్, పెంట ప్రణయ్, రాజేశ్వర్ ,నసీరుద్దీన్, కాజా ఆసిఫ్, విమల్, మోసిన్ ,మారుతి ,మోసిన్, తదితరులు పాల్గొన్నారు



## రామన్న కల్యాణ కానుక అందచేత

దేవరకొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్: దేవరకొండ మండలంలోని మైనంపల్లి గ్రామంలో స్థానిక ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ గారు తను సొంతంగా గత రెండు సంవత్సరాలుగా గ్రామంలో ఆడబిడ్డ వివాహ సమయంలో,ఆడపిల్ల జన్మించినప్పుడు అందించే రామన్న కల్యాణ కానుక చెక్కును శుక్రవారం మైనంపల్లి గ్రామం కొర్రతాండలో కొర్ర పాండు నాయక్ పార్వతి ల కుమార్తె ఝాన్సీ వివాహం జాలతాండకు చెందిన శ్రీకాంత్ నాయక్ తో జరిగిన వివాహానికి హాజరై 2016 రూపాయలు అందించారు. ఈకార్యక్రమంలో కట్టకొమ్ముతాండ సర్పంచ్ శివయ్య. మైనంపల్లి ఉప సర్పంచ్ వెంకట్. నాయకులు రమేష్.పాండు. సీతారాం.హనుమంతు. జకీర్. తదితరులు హాజరయ్యారు.



## బిసి పొలిటికల్ జెఏసి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా చింతపల్లి సతీష్‌గౌడ్

దేవరకొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్ : బిసి పొలిటికల్ జెఏసి యువజన విభాగం నల్గొండ జిల్లా అధ్యక్షునిగా దేవరకొండ మండల కొమ్మేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి సతీష్ గౌడ్ ను నియమించారు. శుక్రవారం నాడు మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన రాచాల యుగంధర్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ... నల్గొండ జిల్లాలో అన్ని వర్గాలను కలుపుకుని, బీసీ పొలిటికల్ జెఏసిని బలోపేతం చేసి, రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు బైరు శేఖర్, అంజన్న యాదవ్, శేఖర్ గౌడ్, మహేందర్, సంతోష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ బయలుదేరిన హాస్పిటల్ కార్మికులు

దేవరకొండ అక్టోబర్ 28 వార్తా మిర్రర్ : మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర మూడో మహాసభ ఈరోజు మహబూబ్ నగర్ లో జరుగుతున్న సందర్భంగా నల్గొండ జిల్లా నుంచి హాస్పిటల్ లో పనిచేసే సెక్యూరిటీ గార్డు, సానిటేషన్, పేషెంట్ కేర్ కార్మికులు వెళ్లడం జరిగింది. మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అతి తక్కువ వేతనాలతో హాస్పిటల్ కార్మికుల పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి శ్రమకు తగ్గ వేతనాలు పెంచాలని ఆయన కోరారు. జీవో నెంబర్ 21 అమలు చేసి కనీస వేతన 19000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసినప్పటికీ ప్రభుత్వం వారికి వేతనాలు సక్రమంగా పెంచకపోవడం బాధాకరమని అన్నారు. ప్రస్తుత జీవో నెంబర్ 60 సక్రమంగా అమలు చేయాలని ఆయన అధికారులను కోరారు. హాస్పిటల్ కార్మికుల సమస్యలపై మహాసభల చర్చించి భవిషత్ పోరాట కార్యక్రమాల రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ




కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ సయీద్, మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,శంకర్, యాదగిరి ,శ్రీనివాస్, ఆంజనేయులు ,ఎల్లమ్మ, రామేశ్వరమ్మ, సబిత,యాదమ్మ ,రాణి,దేవయ్యనాగయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జైనబ్ సీజన్ 9 ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్.. విజేతలకు బహుమతులు ప్రదానం



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 28 : కోరుట్ల పట్టణంలో గత కొన్ని రోజులుగా జరుగు తున్న జైనబ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్లో కోరుట్ల ఎంసిసి , ఇబ్రహీంపట్నం జట్లు తలపడగా కోరుట్ల ఎంసిసి జట్టు విజయం సాధించింది . విజయం సాధించిన కోరుట్ల ఎస్సిసి జట్టుకు ట్రోఫీతో పాటు రూ .20 వేల నగదు ,రన్నర్ గా నిలిచిన ఇబ్రహీంపట్నం జట్టు కు ట్రోఫితో పాటు రూ .10 వేల నగదును అందించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడు తూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ,క్రికెట్ పోటీలను నిర్వహించిన నిర్వహకులకు అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షు డు ముక్కెర చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ , క్రికెట్ లీగల్ అడ్వైజర్ బోయిని సత్యనారాయణ,నాయకులు ఎం.ఏ బారి ,కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి మోయిజ్ , ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగరాజు , ఉపాధ్యక్షులు బాలరాజు , ఎం.డి. షబ్బీర్ ,టోర్నీ ఆర్గనైజర్ సోహేల్ అలీ తదితరులు పాల్గొన్నారు

## యు ఎస్ ఎఫ్ ఐ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నూతన జాతీయ కన్వీనింగ్ కమిటీ కో కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు



దేవరకొండ అక్టోబర్ 28 వార్త మిర్రర్ : అక్టోబర్ 19,20,21 తేదీలో హన్మకొండ లో జరిగిన జాతీయ సెమినార్ అనంతరం యు ఎస్ ఎఫ్ ఐ భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నూతన జాతీయ కన్వీనింగ్ కమిటీ కో కన్వీనర్ గా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ పి ఏ పల్లి మండలంలోని మధపూరం గ్రామానికి చెందిన వంగూరి వెంకటేశ్వర్లు ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఆయన దేవరకొండ మండలంలోని కొండ బీమనపల్లి లోని సోగ్రా బీ ఈడి కళాశాల్లో బీఈడి ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నూతన జాతీయ విద్య విధానం రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు పెండిగ్ లో ఉన్న స్కాలర్ షిప్ విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు హింది బాషా ను దేశం మొత్తం అమలు చేస్తాం అనడం కేంద్ర ప్రభుత్వం కి తగదు అన్నారు నాపై నమ్మకం ఈ పదవి ఇచునందుకు మధం తిరుపతి కి, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి, మోర్తల చందర్ రావు,వెంకట్ రెడ్డి కి,బాబు ధన్యవాదాలు తెలిపారు.

# చేనేతపై జీఎస్టీని ఎత్తివేయకుంటే ఇగ ఉద్యమమే..

### బండి సంజయ్ కాన్వాయ్ కి జీఎస్టీ సెగ.
### ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, బొల్ల శివశంకర్




సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్: వ్యవసాయరంగం తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన చేనేత రంగం అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమం కొరకు కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం చేనేత ముడి సరుకులపై, చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని విధించి దానిని 12 శాతానికి పెంచాలని చూస్తున్నదని,దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్ డిమాండ్ చేశారు.రాష్ట్ర చేనేత జౌళి శాఖామాత్యులు కేటీఆర్ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులు కేంద్ర ప్రభుత్వం పెంచిన జీఎస్టీని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పోస్టుకార్డుల మీద సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి చేనేత ముడిసరుకులపై, చేనేత వస్త్రాలపై ఎలాంటి పన్నులను పెంచలేదని నరేంద్ర మోడీ సర్కార్ మాత్రం చేనేత కార్మికులపై జిఎస్టి భారం మోపుతున్నదని తీవ్రంగా విమర్శించారు.మండల కేంద్రంలో చేనేత కార్మికులు అధికంగా ఉన్నారని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఈ ప్రాంత చేనేత కార్మికులకు కూడా భారం పడుతున్నందున కావున వెంటనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి జిఎస్టి పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో చేనేత కార్మికులతో కలిసి ప్రధానమంత్రికి పోస్టు కార్డుల ద్వారా లేఖలు రాస్తూ పోస్ట్ ఆఫీస్ దగ్గర పోస్ట్ కార్డులను పోస్ట్ బాక్స్ లో వేశారు.

**బండి సంజయ్ కాన్వాయ్ కి జీఎస్టీ సెగ**

మర్రిగూడెం మండలం నుండి యాదగిరిగుట్ట కు వెళ్తున్న బండి సంజయ్ కాన్వాయ్ కు నిరసన సేగ తగిలింది. చేనేత రంగంపై జీఎస్టీని ఎత్తివేయాలని చేనేత కార్మికులు బండి సంజయ్ కాన్వాయ్ కు ప్లకర్డ్ లు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చన గోని గాలయ్య యాదవ్,చిలివేరు బిక్షం,సురపల్లి జనార్దన్, తెలంగాణ బిక్షం,సూరపల్లి వెంకటేష్, విడం సాయి,సురపల్లి ప్రశాంత్,సింగం కృష్ణ,సూరపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నేతలు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలకు నిరసనగా మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో దహన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రజలను తప్పుదోవ పట్టే విధంగా అసత్య ప్రచారాలను ప్రసారం చేస్తూ వారి యొక్క సొంత మీడియా ఛానల్లో భారతీయ జనతా పార్టీ పైన విష ప్రచారాన్ని ఖండిస్తూ వారు ఏదైతే నలుగురు ఎమ్మెల్యేలను కొన్నారని చెప్పి ఆరోపణ జేశారో అది పూర్తిగా అసత్య ఆరోపణ అని చెప్పి కోర్టు కూడా కేసును కొట్టివేయడం జరిగింది అన్నారు.అసత్య ప్రచారం చేసినందుకు తెలంగాణ ప్రజలకు, మునుగోడు ప్రజలకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు చేసినా మునుగోడు ప్రజలు కెసిఆర్ కుటుంబ పాలన సమాధి చేయడానికి మునుగోడు నుంచే పునాది వేస్తారని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జక్కలి విక్రమ్,సురపల్లి శివాజీ,ఉప్పల లింగస్వామి,కొండ నరసింహ, దాసోజు వెంకటాచారి,జక్కలి రాజు,వంగరి రఘు,యాదయ్య



గౌడ్,ఆత్మూరు యాదగిరి, జక్కర్తి బిక్షం,రాసాల వెంకటేశం,మొగుదల వెంకటేశం,బద్దం గిరి,రాచకొండ గిరి,గొల్లూరి యాదగిరి, గూడూరు ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాలు దైవభక్తిని పెంపొందిస్తాయి ధూప దీప నైవేద్యాలను మరువకూడదు

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమన్ గల్ వార్తమిర్రర్ అక్టోబర్ 28 : ఈరోజు ఆమనగల్ మునిసిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి గ్రామంలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది గ్రామ ప్రజల కోరిక మేరకు అసంపూర్తిగా ఉన్నటువంటి రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల 50 వేల రూపాయలు అదేవిధంగా హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి కూడా మొదటి ప్రాధాన్యతగా ఫౌండేషన్ తరపున తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతను, సనాతన సాంప్రదాయాలను పెంపొందించుకోవడానికి దోహదపడతాయన అదేవిధంగా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నటువంటి విద్యా , వైద్యం , ఉపాధి వంటి అవకాశాలు నిరుపేద ప్రజలకు అందేవిధంగా మా వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ఆ దిశగా మా ఫౌండేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు మా సహకారంతోపాటు గ్రామ ప్రజల సహకారం ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో




ఫౌండేషన్ ఎక్సిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ రాధ వెంకటయ్య మాజీ ఎంపీపీ దావ ధనంజయ, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ పాల్, మాజీ వార్డు మెంబర్ యాదగిరి,ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి,సతీష్ రెడ్డి, సత్యం, చంద్రశేఖర్, శ్రీరాములు, మల్లేష్ కొండల్, రమేష్. గ్రామస్తులు నిరంజన్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ఉద్యోగాలు పొంది గొప్ప తెలంగాణను రూపొందించడంలో భాగ్యస్వాములు కావాలి : టాస్క్ క్లస్టర్ మేనేజర్ సుదీర్

యాదాద్రి వార్త మిర్రర్ : శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ అనే సంస్థ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది తెలంగాణ గవర్నమెంట్ వారు రూపొందించిన ఈ సంస్థ ద్వారా అనేక మంది విద్యార్థులు నైపుణ్యాన్ని పొంది అనేక గొప్ప గొప్ప సంస్థలలో ఉన్నత ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగింది కాబట్టి ఎస్సీ ఎస్సీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు ఇందులో జాయిన్ అయ్యి మంచి ఉద్యోగాలను పొంది గొప్ప తెలంగాణ రూపొందడంలో భాగస్వాములు కావాలని టాస్క్ క్లస్టర్ మేనేజర్ సుధీర్ అన్నారు . టాస్క్ కోఆర్డినేటర్ కనక బాలరాజు పి బాల్రెడ్డి కే కృష్ణయ్య సుధా ఆర్ సిద్ధి రాములు ఎన్ సత్యనారాయణ బి పాండురంగం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## పెట్రోల్ డీజిల్ ధరలపై మర్రిగూడ పెట్రోల్ పంపులో వినూత్న నిరసన

మర్రిగూడ వార్త మిర్రర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలపై మర్రిగూడ మండల కేంద్రంలో పెట్రోల్ పంపులు చేపట్టిన వినూత్న నిరసన



## అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిర్ల ఐయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో తాటికొండ అంజయ్య మరణించిగా వారి కుటుంబానికి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పిసిసి మెంబర్ బీర్ల ఐలయ్య సౌజన్యంతో 5000 రూపాయలు అందజేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు నాగాయపల్లి శివరాములు.మెండు రామ్మోహన్ రెడ్డి. సంతోష్ రెడ్డి. కనకయ్య.శ్రీనివాస్. బాలయ్య అంజయ్య.




## వాడపర్తిలో సదర్ సాయ్యట

భువనగిరి అక్టోబర్ 28, వార్త మిర్రర్ : నిన్న రాత్రి జరిగిన సదర్ సాయ్యట కార్యక్రమం లో ముఖ్య అతిగా పాల్గున్న వాడపర్తి సర్పంచ్ ఎలమినేటి కృష్ణ రెడ్డి ఈ కార్యక్రమను జైప్రదం చేసారు ఈ సందర్భంగా మాట్లాడు తు సదర్ పండుగ యాదవ్ లకు చాలా పెద్ద పండగ అని తెలిపారు దీపావళి తర్వాత ఈ పండుగ ను యాదవ్ బంధువులు చాలా ప్రముఖ్యత ఇస్తారని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎడ్ల వెంకట్ రెడ్డి మధు యాదవ్. వేణు. మహేష్. జగత్ అంజి ఆనంద్ ఇస్తరి షానూర్




## సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా విద్యాధికారి గోవిందరాజులు

### భవిత విలీన విద్యా వనరుల కేంద్రం తనిఖీ

నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి వార్త మిర్రర్ 28/10 : తెలకపల్లి దివ్యాంగ బాలబాలిక లకు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు అన్నారు శుక్రవారం మండలం కేంద్రంలోని భవిత విలీన విద్యావనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు నేర్పిస్తున్న కృత్యాలు మరియు వారికి అందిస్తున్న సేవల అడిగి తెలుసుకున్నారు అనంతరం వివిధ రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి బాల్ నరసింహా, సీఆర్పి రేణయ్య సిబ్బంది దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు

# మంత్రి హరీష్‌రావును కలిసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరిన సగర సంఘం రాష్ట్ర కమిటీ

## సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చిన మంత్రి



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రంలో సగరులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును శుక్రవారం కలిశారు. రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం నాయకులు కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో బిసి 'డి' లో ఉన్న సగరులను బిసి 'ఎ' లోకి మార్చాలని, నిర్మాణ రంగం పై ఆధారపడి జీవిస్తున్న సగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన జీఓ 29 ను పునరుద్దరిస్తూ సగరులకు ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులలో 15 శాతం పనులను రిజర్వేషన్ ద్వారా ధరావతు సొమ్ము లేకుండ ఇవ్వాలని కోరారు. 60 సంవత్సరాల వయస్సు పైబడిన సగరులకు ఫెన్షన్ పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మ గౌరవ భవనం కోసం కోకాపేటలో ముందుగా కేటాయించిన స్థలాన్ని కొనసాగిస్తూ ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. మంత్రి హరీష్ రావు గారు సానుకూలంగా స్పందిస్తూ కోకాపేట స్థలం మార్చకుండా ముందు కేటాయించిన స్థలాన్ని కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ కాంట్రాక్టు పనులలో రిజర్వేషన్ల పై ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుంటానని తెలిపారు. ఇతర సమస్యలు పరిష్కరించడానికి ముఖ్యమంత్రి తో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# రాజకీయాలే తప్ప ప్రజా శ్రేయస్సుపై దృష్టి లేని అగ్రవర్ణ పాలకులు: దాసు సురేశ్

### మునుగోడులో వెల్లువెత్తిన బీసీల గోడు

### ఉప ఎన్నిక వ్యూహ రచనపై సమావేశమైన బీసీ నాయకులు




రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 28 : మునుగోడులో జరగబోయే ఉప ఎన్నిక సందర్భంగా బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో చౌటుప్పల్ టౌన్ నందు ప్రముఖ బీసీ నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాపర్తి కుమార్ గాడ్గే నేతృత్వం వహించగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలపై కొనసాగుతున్న వివక్షపై పలువురు నాయకులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.. మునుగోడు ఉప ఎన్నికలో బీసీలు అవలంభించాల్సిన వ్యూహాలపై చర్చించారు..బీసీల స్వాభిమానాన్ని కొనడం రాజకీయ పార్టీలకు సాధ్యం కాదంటూ బీసీ నాయకులు ముక్త కంఠంతో నినదించారు..తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేశ్ మాట్లాడుతూ ఈ మునుగోడు ఉపఎన్నిక ఎవరి కోసమొచ్చిందో ఒక సారి మునుగోడు ప్రజలు ఆలోచించాలన్నారు.జనాభా రీత్యా అధిక శాతం (67.2 ) గా ఉన్న బీసీలను అగ్రవర్ణ పార్టీలేవీ పోటీలో నిలపక పోవడం దారుణమన్నారు.. ఉప ఎన్నిక ఉంటేనే అభివృద్ధా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఇదేనా ప్రభుత్వాన్ని నడిపించాల్సిన విధానం అని దాసు సురేశ్ మండిపడ్డారు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించకుండా బీసీ వర్గాలను ఈ ప్రధాన పార్టీలు ఏ మేరకు గౌరవిస్తున్నాయో ఒక సారి మునుగోడు ప్రజలు ఆలోచించాలన్నార మునుగోడు ఉప ఎన్నికలో బీసీల ఓట్లను బయటకు పోనివ్వకుండా బీసీల ఓట్లు బీసీ లకే పడేవిధంగా బీసీ లు చైతన్యవంతం కావాలన్నారు.. బీసీలు రాజకీయంగా వివిధ పార్టీల వారీగా విడిపోకుండా స్వయం పాలన కోసం సంఘటితమై తమకంటూ ఒక రాజకీయ పార్టీ నిర్మాణం చేసుకొని అధికారాన్ని చేపట్టాలన్నారు.. నేటికీ ప్రభుత్వం నల్గొండ జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న100 మంది చేనేత బాధిత కుటుంబాలను ఆదుకోక పోవడం ప్రభుత్వపు దౌర్భాగ్యపు పాలనకు నిదర్శనమన్నారు.. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చాపర్తి కుమార స్వామి మాట్లాడుతూ బీసీ ల పట్ల అన్ని రాజకీయ పార్టీల విధానం ఒకేలా ఉందని ఆరోపించారు.. 60 శాతం పైనున్న బీసీ అభర్ధులకు ప్రధాన పార్టీలు బీ ఫామ్ లు అందజేయక పోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.. మునుగోడు ఉప ఎన్నిక ద్వారా బీసీల పట్ల పార్టీల విధానం స్పష్టంగా అర్ధమయ్యిందన్నారు. , బీసీల లెక్కలు తేలాలని ..బీసీల జనగణన జరగాలని ,బీసీ బిల్లును సాధించుకోవాలని అప్పుడే బీసీ లకు రాజకీయంగా లబ్ది జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఊరుగొండ శివ, కొలను నిర్మల, శ్యామల సుమతి , జెల్ల రేణుక, సంగెం సంధ్య ,మిద్దె మల్లేశ్, మడత కిషోర్, అనిల్ కుమార్ , రాకేష్,వనం లలిత మరియు అనేక మంది చేనేత ఆత్మహత్య బాధిత కుటుంబాల బాధితులు పాల్గొన్నారు..



## శ్రీనివాస డిస్పోజల్ మినీ కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన బ్యాంక్ మేనేజర్ & కౌన్సిలర్ బెల్లి సత్తయ్య

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ గల స్థానిక భువనగిరి రోడ్డు నందు శ్రీనివాస డిస్పోజల్ మినీ కంపెనీ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి కెనరా బ్యాంక్ మేనేజర్ వరుణ్ కుమార్, శ్రీను, మరియు కౌన్సిలర్ బెల్లి సత్తయ్య విచ్చేశారు ప్రారంభోత్సవం అనంతరం డిస్పోజల్ మినీ కంపెనీ మేనేజర్ గందూరి శ్రవణ్ బ్యాంక్ మేనేజర్ ని కౌన్సిలర్ బెల్లి సత్తయ్య ని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో రామకృష్ణ, సైదులు, పాండు, జగన్, భాను కృష్ణ, వెంకటేశం, జిట్ట రవి, దేశగొని సాయికుమార్, చిలుకూరి వేణు కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# దేవాలయాలు దైవభక్తిని పెంపొందిస్తాయి ధూప దీప నైవేద్యాలను మరువకూడదు

### ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వార్తమిర్రర్ అక్టోబర్ 28 : ఈరోజు ఆమనగల్ మునిసిపాలిటీ పరిధిలోని సంకటోని పల్లి గ్రామంలో గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించడం జరిగింది గ్రామ ప్రజల కోరిక మేరకు అసంపూర్తిగా ఉన్నటువంటి రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల 50 వేల రూపాయలు అదేవిధంగా హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి కూడా మొదటి ప్రాధాన్యతగా ఫౌండేషన్ తరపున తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతను, సనాతన సాంప్రదాయాలను పెంపొందించుకోవడానికి దోహదపడతాయన అదేవిధంగా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నటువంటి విద్యా , వైద్యం , ఉపాధి వంటి అవకాశాలు నిరుపేద ప్రజలకు అందేవిధంగా మా వంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే ప్రగతి సాధ్యమవుతుందని ఆ దిశగా మా ఫౌండేషన్ ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు మా సహకారంతోపాటు గ్రామ ప్రజల సహకారం ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఎక్సిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి




స్థానిక కౌన్సిలర్ రాధ వెంకటయ్య మాజీ ఎంపీపీ దావ ధనంజయ, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీ పాల్, మాజీ వార్డు మెంబర్ యాదగిరి,ఫౌండేషన్ సభ్యులు సురేష్ రెడ్డి,సతీష్ రెడ్డి, సత్యం, చంద్రశేఖర్, శ్రీరాములు, మల్లేష్ కొండల్, రమేష్. గ్రామస్తులు నిరంజన్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్యం, ఉపాధే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు

### గట్టు ఇప్పలపల్లి గ్రామంలో దేవాలయాలకు 10 లక్షల రూపాయలు

### ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

### గ్రంథాలయంలోని బుక్స్ లకి లక్ష రూపాయలు ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్



తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ అక్టోబర్ 28 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టుపల్లి గ్రామంలో దేవాలయాలు అభివృద్ధి కోసం పది లక్షల రూపాయలు ప్రకటించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి సమావేశంలో మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యా వైద్యం ఉపాధే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పేదల కోసం నిరంతరం సేవలని అందజేస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని గట్టిప్పలపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు గ్రామంలో పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జయమ్మ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమానికి ఐక్యత ఫౌండేషన్ చేయూతనందిస్తుందని పేర్కొన్నారు గ్రామాలను ఆర్థిక పరిపుష్టి దిశగా మార్పు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని అన్నారు గ్రామంలోని దేవాలయాల అభివృద్ధికి రూ 10 లక్షలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రంథాలయ అభివృద్ధికి లక్ష కేటాయించారు క్రీడాకారులకు క్రీడా సామాగ్రికి హామీ ఇచ్చారు గ్రామస్తులు పలు సమస్యలను ఆయనకు విన్నవించగా సానుకూలంగా స్పందించి సమస్యలను తమ వంతుగా తీరుస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ వరప్రసాద్ రెడ్డి, సతీష్ రెడ్డి, సురేష్ రెడ్డి, గ్రామ సర్పంచి జయమ్మ వెంకటయ్య, వీరన్న పెల్లి సర్పంచ్ నాగమణి లింగం గౌడ్, మాదాయ పల్లి సర్పంచ్ హైమావతి రామస్వామి, గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్, ఫుల్ సింగ్ తండా సర్పంచ్ లలిత రాజు, గడ్డమీద తండా ఈశ్వర్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్, లింగం గౌడ్, భరత్ రెడ్డి, బోయ కిషన్, జాను, మైసయ్య, డేవిడ్, మండల కృష్ణయ్య, రేణు రెడ్డి, రాజశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, శరత్ చంద్ర, శ్రీధర్ రెడ్డి, గుండ్రాతి జంగయ్య, లక్ష్మణరావు, వార్డ్ మెంబర్ రాములు, శివ గౌడ్, నరేందర్ గౌడ్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

రేగొండ : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో రామోజు సుశీల ఇటీవల కాలంలో మరణించగా, తెలంగాణ తొలి శాసన సభాపతి ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని శుక్రవారం టిఆర్ఎస్ జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం మాజీ పిఎసిఎస్ చైర్మన్ గోపు బిక్షపతి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు బోయిని వినోద్ కుమార్ గోగుల అశోక్ రెడ్డి వావిలాల రమేష్ గుర్రాల సుమన్ రెడ్డి బింగి బిక్షపతి పసుల అశోక్ గ్రామ నాయకులు బల్గూరి ప్రభాకర్ పున్నం పృథ్వీరాజ్ పసుల అన్వేష్ తూముల మధు జిట్టి గణేష్ బల్గూరి రాజు పసుల రవి తదితరులు పాల్గొన్నారు.





## ఐఐటి విద్యార్థికి ఆర్థిక సహాయం అంధించిన ఫౌండేషన్ చైర్మెన్ ముత్తు

డిండి అక్టోబర్ 28 వార్త మిర్రర్ : డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన వాంకుణవాత్ పవన్ కి ఇటీవల జే ఈ ఈ అడ్వాన్స్ జాతీయ స్థాయిలో 319 ర్యాంకు సాధించాడు.పవన్ కి ఆర్థిక ప్రొత్సాహకంగాను 10,000/బి పదివేల ర్షుపాయాలు గ్రామ సర్పంచ్ జరుపుల లక్ష్మి తిరుపతి నాయక్ సమక్షంలో పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మెన్ పగడాల ముత్తు అంధించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత శిఖరాలను, తన లక్ష్యాలను సమిష్టిగా సాధించి ముందుకు సాగాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ జాతీయ స్థాయిలో మంచి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. సాధించే విజయాన్ని సమిష్టి విజయంగా తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.



## నూతన బేకరీని ప్రారంభించిన హనుమంత్ వెంకటేష్‌గౌడ్

దేవరకొండ అక్టోబర్ 28 వార్తా మిర్రర్ : దేవరకొండ పట్టణంలో స్థానిక బస్టాండ్ కి ఎదురుగా శ్రీ సంకబుడ్డి కృష్ణ పద్మ పిలుపుమేరకు న్యూ డైమండ్ బేకరీనిముఖ్యఅతిథిగా విచ్చేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బేకరీని ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.. ఈ వ్యాపారం చాలా లాభాసడిగా సాగాలని ఆయన కోరారు..వారితో పాటు 17వ వార్డ్ కౌన్సిలర్ చిత్రం ప్రవీణ్, చిత్రం ఏసోబు,వసుకుల సుధాకర్,కడారి గిరి,కానుగుల శీను,మావిళ్ళ రాములు, కడారి రవి,,మొదలు పాల్గొనడం జరిగింది.



## కార్తీక మాసం శుభ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి 11 వేల నూట పదహారులు

హుజూర్ నగర్ అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం కార్తీక మాస శుభ సందర్భంగా రెండో వార్డ్ కౌన్సిలర్ జక్కుల శంభయ్య పడగరయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గుడికి 11,116 పదకొండు వేల నుటపదహారు రూపాయలు కుటుంబ సభ్యులతో కలిసి విరాళంగా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ కృష్ణా రెడ్డి కమిటీ సభ్యులు తోడేటి సర్వయ్య టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గ్రంథాలయం చైర్మన్ పిన్నమనేని సంపత్ ఆధర్వంలో అందజేయడం జరిగినది.



## గ్రంథాలయ చైర్మన్ ఆధ్వర్యంలో పోలీస్ అభ్యర్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

హుజూర్ నగర్ అక్టోబర్ 28 వార్త మిర్రర్ ప్రతినిధి : హుజూర్ నగర్ పట్టణంలోని గ్రంథాలయంలో చైర్మన్ సంపత్ ఆధ్వర్యంలో 40000 విలువ గల క్రీడా దుస్తులు ను పోలీస్ గ్రౌండ్ ప్రాక్టీస్ చేస్తున్న 50 మంది అభ్యర్థులకు అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో సంపత్ శశి బాబు వెంకటేష్ రామ్ సురేష్ గోపి మనోజ్ వరుణ్ సతీష్ వీణ రోజా మల్లయ మరియు తదితరులు పాల్గొన్నారు



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి గారు

వార్త మిర్రర్ జడ్చర్ల: రాజాపూర్ మండలంలోని అగ్రహారంపొట్లపల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఏర్రోళ్ల లక్ష్మమ్మ(72) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతికి సంతాపం తెలిపిన TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారు. అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5,000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామ్ రెడ్డి, శ్రీరాములు, ఫయాజ్, TRS పార్టీగ్రామ అధ్యక్షుడు భరత్, నారాయణరెడ్డి, శ్రీను, ఆంజనేయులు, శేఖర్, నరసింహులు, యాదయ్య గ్రామస్తులు, BRS నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రను విజయవంతం చేద్దాం

## విలేకరుల సమావేశంలో జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



వార్త మిర్రర్ జడ్చర్ల : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర ఈనెల 29, 30వ తేదీన జడ్చర్ల నియోజకవర్గం చేరుకుంటుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున జయప్రదం చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు రాజాపూర్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30వ తేదీన ఉదయం ఆరు గంటలకి గొల్లపల్లి లలితాంబిక దేవాలయం నుంచి రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రారంభమవుతుందని, ముదిరెడ్డిపల్లి, రాజాపూర్ మండల కేంద్రంతో పాటు రంగారెడ్డి గూడా, కేతిరెడ్డిపల్లి మీదుగా బాలానగర్ మండలానికి చేరుకుంటుందని వెల్లడించారు.సాయంత్రం నాలుగు గంటల నుండి బాలానగర్ మండల కేంద్రంలో పాదయాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. అదే రోజు రాత్రి షాద్ నగర్ నియోజకవర్గం లోని అన్నారం ప్రాంతానికి చేరుకుంటుందని అక్కడే రాహుల్ గాంధీ రాత్రి బస చేయబోతున్నారని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో చేపట్టబోయే రాహుల్ గాంధీ పాదయాత్రను భారీ ఎత్తున జయప్రదం చేయాలని కొల్లాపూర్ అచ్చంపేట తదితర ప్రాంతాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివస్తున్నారని జడ్చర్ల నియోజకవర్గం లోని నవాబుపేట రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్ మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని అనిరుద్ రెడ్డి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పోలేపల్లి యాదయ్య, కత్తెర కృష్ణయ్య యాదవ్, కృష్ణయ్య గౌడ్, వెంకట్ నాయక్, గోనెల రమేష్, శివారెడ్డి, వనపర్తి రమణ, శివ, వెంకీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాచకొండ పోడు భూముల సమస్య కాంగ్రెస్ తోనే సాధ్యం

## అధికారంలోకి రాగానే సమస్యకు పరిష్కారం చూపుత: రాహుల్ గాంధీ



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : రాచకొండ పోడు భూములపై సమస్య పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కారం చూపుతానని రాహుల్ గాంధీ రైతులకు హామీ ఇచ్చారు.. తెలంగాణలో రైతులు చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి కోరిక మేరకు భారత్ జోడో యాత్రలో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన రాచకొండ గిరిజన రైతులతో ఆయన కలిసి మాట్లాడారు.గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో భూ పంపిణీ కింద పట్టాలు పొందిన గిరిజనులకు జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రాచకొండ భూ సమస్యలపై మండల నాయకులు ఏపూరి సతీష్,కోర్ర గోవర్ధన్, సబావత్ రఘు, మసూర్,కాట్రోత్ సీత లతో కలిసి ఆయనతో చర్చించారు,తెలంగాణ వచ్చినక కెసిఆర్ తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ భూరికార్డులను డిపాజిటలైజేషన్ లో అనేక పొరపాట్లు దొర్లినయని తప్పుడు తడుకలుగా రికార్డ్ చేయడం వల్ల ఎకరాల కొద్దీ భూములపై హక్కులు చేశారన్నారు,నిషేధిత జాబితాలో పెట్టి రైతులకు కన్నీళ్లు మిగిల్చారన్నారు, పోడు భూములకు డిజిటల్ పాస్ బుక్కులు లేక రుణాలు పొందలేకపోతున్నామని అలాగే పంటలు అమ్ముకోలేకపోతున్నామని తెలియజేశారు గతంలో పొందిన పంట రుణాలు ఇచ్చిన బ్యాంకు రుణాలు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు అసైన్డ్ భూముల్లో ఫారెస్ట్ అధికారులు హరితహారం పథకం కింద మొక్కలు నాటి కేసులు పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు.అనంతరం రాహుల్ గాంధీ స్పందించి మాట్లాడారు 2023 లో కాంగ్రెస్ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి రాగానే పోడు భూముల సమస్య పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు రైతులు ఆందోళన చెందవద్దన్నారు.ఈ చర్చలో కేంద్ర మాజీ మంత్రులు దిగ్విజయ సింగ్,జయరాం రమేష్,బలరాం నాయక్, ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ మధుయాష్కీ, మాజీ ఎమ్మెల్సీ సభావతు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞానాన్ని పెంపొందించు కోవడం కోసం యవత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: కప్పాటి పాండురంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ అక్టోబర్ 28 : ఈరోజు రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజకవర్గ కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయముకు వచ్చిన పాఠకులను వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠకులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంథాలయం నందు అందుబాటులో ఉన్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరాలన్నారు. నేటి బాలల్ని రేపటి పౌరులుగా తీర్చిదిద్దే క్రమంలో తమ వంతు భ్యాధ్యతగా జిల్లాలోని అన్ని శాఖ గ్రంథాలయాలను ఆదునీక రిస్తున్నమని అందులో భాగంగా సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం అయినందున శిథిలావస్థకు చేరిందని అన్నారు. ప్రస్తుత భవనం పాత ఊర్లో ఉండటం వల్ల విద్యార్థులకు, పౌరులకు గ్రంథాలయ సేవలు వినియోగించుకునేందుకు వీలుగా లేనందున పట్టణ మధ్యలో పాఠకులందరికి అనువుగా ఉండేలా స్థలం కేటాయించుటకు స్థానిక శాసనసభ్యుల కాలే యాదయ్య ని గతంలో కోరగా నూతనంగా స్థలం కేటాయించడం జరిగింది. నూతన భవనం నిర్మాణం చేపట్టుటకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. కెసిఆర్ కెటిఆర్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డిల సూచనల మేరకు కాలే యాదయ్య, చేవెళ్ల శాసనసభ్యులు కోరిక మేరకు చేవెళ్ల గ్రంథాలయం నూతన భవనం నిర్మాణం కొరకు పాఠకులకు అన్ని వసతులు కల్పించేలా అధునాథనంగా నిర్మాణం చేపట్టుటకు 2 కోట్లు నిధులు మంజూరు చేయుటకు తీర్మానం చేశామని త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. మరియు జిల్లాలో నూతనంగా ఏర్పడిన మునిసిపాలిటీలలో మరియు నూతన మండల కేంద్రాల్లో గ్రంథాలయాలు మంజూరు చేయుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుటకు తీర్మానం చేసినట్టు చైర్మన్ పాండు రంగారెడ్డి గారు తెలిపారు.





## శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం

పరకాల : వార్త మిర్రర్ : పరకాల పట్టణంలో ప్రసిద్ధ శైవక్షేత్రమైన శ్రీకుంకుమేశ్వర స్వామి దేవస్థానములో 3వ రోజు కార్తీక మాసోత్సవ వజ్రగ్రధిత పాశుపత మహారుద్రయాగ సహిత ఆకాశదీపోత్సవ మహాఅన్నదాన మహెూత్సవములు అత్యంత వైభవముగా శైవాగమోక్తముగా ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున ప్రారంభించడం జరిగింది.ఉ5.గం సుప్రభాతసేవ,ఉత్సవ అనుజ్ఞ,మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం,రుద్రయాగారంభం మహాఅన్నదానం నిర్వహించడము జరిగినది. శుక్రవారం మహాఅన్నదానము రంగు కావ్య పూర్ణచందర్ చేశారు. శనివారం నాగుల చవితి సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని. గందె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కోమాళ్ళపల్లి నాగభూషణ శర్మ, వెంకటయ్య, టిఆర్ఎస్ సభ్యులు, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.



## మునుగోడు ఉపఎన్నికల్లో ఓటమి భయంతోనే టీఆర్ఎస్ చిల్లర డ్రామాలు : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

వార్త మిర్రర్ అక్టోబర్ 28 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు చౌటుప్పల్ మండలంలోని దామెర, చింతలగూడెం గ్రామాలలో బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి మాజీ ఎమ్మెల్యే, చౌటుప్పల్ మండల ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ గడప గడపకు తిరుగుతూ బీజేపీ తరపున ప్రచారం చేపట్టారు. ప్రచారంలో బీజేపీ పట్ల సానుకూల స్పందన ఉందని, బీజేపీ మునుగోడు ఉపఎన్నికల్లో భారీ ఆదిక్యంతో గెలుస్తుందని పేర్కొన్నారు. ఉపఎన్నికల్లో ఓటమి భయంతోనే టీఆర్ఎస్ చిల్లర డ్రామాలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎద్దేవా చేసారు. ఆయన వెంట జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, స్థానిక బీజేపీ నేతలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

వార్త మిర్రర్ అక్టోబర్ 28 దుండిగల్ మున్సిపల్ సర్కిల్ : దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నీ శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి ఎమ్మెల్సీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038